నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి.

మహబూబాబాద్, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండల కేంద్రంలో ఐకెపి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మి అధ్యక్షతన జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ఎపీఎం నరేందర్ కుమార్ , సీసీ పద్మమ్మ,గ్రామ ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, డైరెక్టర్ రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు భువనగిరి లింగమూర్తి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి , మాజీ డైరెక్టర్ నారాయణ రెడ్డి ,మండల గ్రామ అధికారులు మండల గ్రామ యూత్ నాయకులు కూతురు అనిదీపు ,చిలక పవన్ ,చిలక మహేష్, మహిళా సంఘాల సిఏలు , మహిళా సంఘాలు గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మంగళవారం 15-11-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 77 పేజీలు:6 వెల: రూ.1/-

కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో బాలల దినోత్సవ సంబరాలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం వేములవాడ పట్టణంలో ని కిడ్స్ కాన్వెంట్ స్కూల్లోసంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ నరాల దేవేందర్ , ప్రిన్సిపల్ దరక్షన్ వస ఫియా , డైరక్టర్ ఫసి ఉల్లా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలను వివిధ రంగాలలో తీసుకువచ్చే విధంగా ఆలోచన చేసు భావి భారత పౌరులుగా, ఉత్తములుగా ఎదగాలని కోరారు. భారతదేశ మొట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా 1954 నుండి జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి బంగారు భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చి, దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తాన్ బజార్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సుల్తాన్ బజార్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా నియమితులయిన శ్రీనివాస్ రావును శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధన కార్య దర్శి ఏ సుదర్శన్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.అనతరం ఆయనను ఘనంగా సన్మానించి శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రతిమ బహుకరించారు.ఈ కార్యక్రమం లో గౌట్ గణేష్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మరియు రాము గోపాల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

ఖమ్మం, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం తల్లాడ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కలకొడిమలో అయ్యప్పస్వాముల ఇరుముడి, మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సర్పంచ్ ఆదూరి దాసురావు, ఉప సర్పంచ్ వడ్డె రవి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, కేశవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాణోతు నర్సింహారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, బాలజీ నాయక్, జంపాల కృష్ణ, అన్నె వెంకటేశ్వరరెడ్డి, దిరిశాల రాకేష్, అచ్చంటి భరత్, గోళ్ల రవి తదితరులు ఉన్నారు.

8 మెడికల్ కాలేజీల ప్రారంభానికి ఏర్పాట్లు.. ఒకే రోజు వర్చువల్‌గా ప్రారంభించనున్న కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 14: వైద్య విద్యలో విప్లవాత్మకమైన అడుగును రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం వేయనుంది. ఈ ఒక్క విద్యా సంవత్సరం (2022-23)లోనే 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. దాదాపు 4080 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలేజీలను ఏర్పాటు చేసింది.

ఈ ఏడాది నీట్ -2022కు అర్హత సాధించిన విద్యార్థులకు ఈ కళాశాలల్లో వైద్య విద్యా బోధన ప్రారంభం కానుంది. నంగారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, జగిత్యాల, వనపర్తి, కొత్తగూడెం, నాగర్‌కర్నూలు, రామగుండం జిల్లాల్లో కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి.

ఇప్పటికే ఆయా జిల్లాల్లోని ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేసి మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేశారు. ఈ ఎనిమిది మెడికల్ కాలేజీల ప్రారంభ ంతో ఈ విద్యా సంవత్సరంలో 1150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. 2014లో తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 850 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా.. 2022 నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో ఆ సంఖ్య 2091కి చేరింది.

వీటితోపాటు ప్రయివేటు మెడికల్ కాలేజీల్లోనూ 85శాతం బీ కేటగిరీ మెడికల్ సీట్లను విద్యార్థులకు అందించాలని రాష్ట్ర ప్ర భుత్వం ఇప్పటికే విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రయివేటు మెడికల్ కాలేజీల్లోనూ 1068 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి రానున్నాయి.

పుస్తకాలతో విజ్ఞానం : ఎర్రబెల్లి

హైదరాబాద్, నవంబర్ 14:పుస్తకాలతోనే జ్ఞానం పెరుగుతుందని, యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. జనగామ జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో జ్యోతిప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పుస్తకాలు చదివే తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి, అహింస మార్గంలో రాష్ట్రాన్ని సాధించారన్నారు. పుస్తకాలతో చదివితే జ్ఞానం పెరుగుతుందని, యువత గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు.

ప్రతి మండల కేంద్రంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని, జిల్లా కేంద్రంలో కొత్తగా గ్రంథాలయం కట్టేందుకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా గ్రంథాలయాలను కాపాడుకుందామని, ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తుంటారన్నారు. కరోనాతో రెండేళ్లుగా ఉత్సవాలు నిర్వహించలేదని, వైరస్ తగ్గుముఖం పట్టడంతో ఈ ఏడాది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయాలు విజ్ఞాన భండాగారాలని, వాటిని దేవాలయాలకంటే పవిత్రంగా చూస్తారన్నారు. సీఎం కేసీఆర్‌కు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టమని తెలిపారు.

గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. కంప్యూటర్ యుగంలో పుస్తక పఠనంతో యువత మొగ్గు చూపుతున్నారని, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైనా నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతుందని, పుస్తక పఠనంలో ఉన్న తృప్తి సెర్చింగ్‌లో దొరకదన్నారు. సాంకేతిక ఎంత పెరిగినా.. ఎన్ని కంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయ ప్రత్యేకత కాదనలేనిదన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 14:నగరంలో మరో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. పాదచారుల భద్రత కోసం ఎర్రగడ్డలో నూతనంగా నిర్మించిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమ్మద్ అలీ, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో స్టేర్ కాస్, లిఫ్ట్ గా, ఎస్కలేటర్, పెల్టర్ వాక్ వేతో పాటు మెరుగైన లైటింగ్, భద్రత సౌకర్యాలతో దీనిని నిర్మించారు.

హైదరాబాద్ వ్యాప్తంగా 38 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటివరకు రూ.75.65 కోట్ల అంచనా వ్యయంతో 22 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించారు. అందులో ఇప్పటి వరకు 7 ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు అందుబాటులోకి వచ్చాయి. మిగిలినవాటి నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి.

రాజగోపాల్‌రెడ్డి దొంగ దీక్షలు మానుకో.. : ఎంపీ బడుగుల

నల్లగొండ : మునుగోడు ఎన్నికల్లో ఓటమిపాలైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గొల్ల కురుమలకు నిధులిస్తలేరని, నిలిపివేశారంటూ దొంగ నాటకాలు ఆడుతున్నాడని ఎంపీ బడుగులు లింగయ్య యాదవ్ మండిపడ్డారు. చౌటుప్పల్ పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 7,600 మంది గొల్ల కురుమల అకౌంట్లలో అందరు డబ్బులు పడ్డాయన్నారు.

రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని, గొల్ల కురుమలపై కుట్రపన్ని డబ్బులు రాకుండా ఆపేశారని.. మళ్లీ నిధులు ఇవ్వడం లేదని ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలో ఎక్కడా గొల్ల కురుమలకు పథకాలు లేవని, తెలంగాణ ప్రభుత్వం రూ.12వేలకోట్లతో 75వేల కుటుంబాలకు లక్షల సంఖ్యలో గొర్రెలు అందజేసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రెండో విడుతలో గొర్ల కొనుగోలుకు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పారు.

గతంలో రూ.1.25లక్షల సబ్సిడీని ప్రస్తుతం రూ.1.75లక్షలకు పెంచినట్లు ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు గొల్ల కురుమల తరఫున ధన్యవాదాలు తెలిపారు. పెన్షన్లు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ ద్వారా నీరుతెచ్చి ఫ్లోరోసిస్‌ను దూరం చేశారన్నారు.

ఇప్పటికే మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డిని తిరస్కరించారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో గొల్ల కురుమలకు అన్యాయం చేసింది బీజేపీ పార్టీ అని, ఇంకనైనా దొంగ దీక్షలు, ధర్నాలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా కురుమ సంఘం కోశాధికారి చిన్నం బాలరాజు యాదవ్, టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా వద్ద బాలసదనం

మెదక్, నవంబర్ 14: నేటినిజం ప్రతినిధి):నేడు 14.11.2022 బాలల దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో, స్థలం:బాలసదనం మెదక్, మెదక్ జిల్లా వద్ద బాలసదనం బాలల మధ్య నిర్వహించటం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి ప్రతిమా సింగ్ మేడం అదనపు కలెక్టర్ గారు (స్థానిక సంస్థలు), శ్రీమతి ః. కల్పన మేడం జడ్జ్ గారు, జిల్లా విద్యాధికారి శ్రీ రమేష్ గారు మరియు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి బ్రహ్మాజీ మేడం గారు పాల్గొన్నారు. బాలల మధ్య కేక్ కట్ చేసి ప్రతిభావంతులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అచిఅ చైర్ పర్సన్ వెంకట్రామిరెడ్డి, పద్మాలత, నాగరాజు, ఆంజనేయులు, మహేష్ గౌడ్, మధుకర్ మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా నమోదు ప్రక్రియ విచారణ జరుగుతున్న తీరుతో పాటు ఇప్పటి వరకు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 19న విచారణ డ్రాఫ్టులు, 23 తేదీ వరకు ఓటర్ల తుదిజాబితా విడుదల చేస్తామని అనంతరం డిసెంబర్ 9వ తేదీన ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే క్లయిమ్ చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం డిసెంబరు 25న ఓటర్ల జాబితాను డిస్పోజల్ చేయడంతో పాటు డిసెంబరు 30వ తేదీన చివరి జాబితాను విడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మూడు ఉమ్మడి జిల్లాలకు మొత్తం 19 మంది రెవెన్యూ డివిజన్ అధికారులు (ఆర్డీవో)లను ఏఈఆర్వోలుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు వారు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలను అప్పగించామని వికాస్‌రాజ్ పేర్కొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

మెదక్, నవంబర్ 14: నేటినిజం ప్రతినిధి):ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించి వచ్చిన విజ్ఞప్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. సోమవారం జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ తో కలిసి జిల్లా నలుమూల నుండి భూ సమస్యలు, రెండు పడకల గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలకు సంబంధించి 44 విజ్ఞప్తులను స్వీకరించారు. అందులో రెండు పడకల ఇళ్ల కేటాయింపుకై 15 విజ్ఞప్తులు రాగా మిగతా విజ్ఞప్తులు భూ సమస్యలు, పెన్షన్లు, మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ, తదితర శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

పుస్తక పఠనంతోనే పరిపూర్ణ వికాసం

-డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్

కరీంనగర్, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని, పుస్తక పఠనంతోనే మానవ మేధాశక్తి వికాసం చెందుతుందని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో 55వ గ్రంథాలయ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆయన కళాశాలలో పుస్తక ప్రదర్శనని ప్రారంభించి ప్రసంగించారు. పుస్తక పఠనంతోనే విద్యార్థులలో పరిపూర్ణ వ్యక్తిత్వం పెంపొందుతుందని తెలిపారు. నేటి ఆధునిక కాలంలో యువత సెల్ ఫోన్, ఇంటర్నెట్, టీవీ, సినిమా వంటి మాధ్యమాలకి బానిసలై పెడదోవపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వాటిని కేవలం మంచి మార్గంలో పయనించడానికి, విజ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడానికి మాత్రమే వాడాలని సూచించారు.

కళాశాల గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనదేశంలో 1968 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారని, గ్రంథాలయాల పై ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు ప్రజలలో పఠనాసక్తిని పెంపొందించడానికి ఈ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, ప్రహేళిక (క్విజ్), పుస్తక సమీక్ష, వక్తృత్వం తదితర పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను, అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అప్సర్ ఉస్మాని, డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ రమాదేవి, రాజేశ్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శ్రీనివాసులు, నారాయణ, నరసయ్య, కరుణ, దీపిక, అర్జున్, రమేశ్ బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం



అత్యధిక జనాభా కలిగిన మహానగరాల జాబితాలో ఢిల్లీ, ముంబాయి?!

(ఇటీవల ఐరాస విడుదల చేసిన 'ప్రపంచ పట్టణ ప్రాంతాల జనాభా-2022' నివేదిక ఆధారంగా)

ప్రపంచవ్యాప్తంగా 5 లక్షలకు పైగా జనాభా కలిగిన 990 పట్టణాల జనాభా విశ్లేషణ, జనసాంద్రత, భవిష్యత్తు పట్టణీకరణ అంచనాలు లాంటి పలు ఆసక్తికర అంశాలతో కూడిన తాజా నివేదికను ఐరాస ఇటీవల విడుదల చేసింది. 'డెమొగ్రఫియా వరల్డ్ అర్బన్ ఏరియాస్-2022 (ప్రపంచ పట్టణ ప్రాంత జనాభా-2022)' పేరుతో వెలువరించిన నివేదిక ప్రకారం నేడు ప్రపంచ పట్టణ జనాభా దాదాపు 2.36 బిలియన్లు (236 కోట్లు)ఉందని, గత ఏడాది ప్రపంచ జనాభాలో 52 శాతం వరకు జనాభా పట్టణాల్లో జీవిస్తుండగా నేడు నగరాల జనాభా 57 శాతానికి పెరగడం గమనించారు.

ప్రపంచ మెగాసిటీస్:

ప్రపంచవ్యాప్తంగా 10 మిలియన్ల జనాభా దాటిన 44 నగరాలను మెగాసిటీస్‌గా నామకరణం చేశారు. గతంలో 36 మెగాసిటీస్ ఉండగా నేడు 44 వరకు పెరగడం గమనించారు. చైనాకు చెందిన 11 నగరాలు, ఇండియాకు చెందిన 6 నగరాలు, బ్రెజిల్/జపాన్/పాకిస్థాన్/యూయస్ దేశాల్లో 2 చొప్పున మెగాసిటీస్ ఉన్నాయి. ఐదు మిలియన్లకు పైగా జనాభా కలిగిన 97 ప్రపంచ నగరాలను గుర్తించారు. అత్యధిక జనాభా కలిగిన 10 ప్రపంచ మెగాసిటీల జాబితాలో టోక్యో-యొకోహామా, జకార్తా, ఢిల్లీ, గ్వాంజావ్-ఫోషాన్, ముంబాయి, మనీలా, షాంఘై, సావ్ పాలో, సియోల్, మెక్సికో పట్టణాలు ఉన్నాయి.

అత్యధిక జనాభా కలిగిన భారత నగరాలు:

అత్యధిక జనాభా కలిగిన ప్రపంచ నగరాల జాబితాలో 3వ స్థానంలో ఢిల్లీ, 5వ స్థానంలో ముంబాయ్ మహానగరాలతో పాటు 15వ స్థానంలో కోల్‌కతా, 23వ స్థానంలో బెంగుళూరు, 33వ స్థానంలో చెన్నై , 40వ స్థానంలో హైదరాబాదు మహానగరాలు ఉన్నాయి. వీటితో పాటు పూనె (52వ స్థానం), అహ్మదాబాదు (53), సూరత్(71), లక్నో (99) జైపూర్(111), కాన్పూర్(133), ఇండోర్(156), వారణాసి(161), నాగపూర్(164), పాట్నా (165), అల్లహాబాదు (169), ఆగ్రా(1191), చీండీఘర్(22), భోపాల్(226), కొచ్చీ(227), తిరువనంతపురం(268), విశాఖపట్నం(235), వడోదరా(236), మీరట్(238), కోజీకోడ్(243), కోయంబత్తోర్(246), మధురై(247), నాసిక్(248), జంషెడ్‌పూర్(271), అలీఘడ్(282), రాంచీ(297), లుధియానా(300), ఔరంగాహాదు(302), జబల్‌పూర్(306), గ్వాలియర్(308), జోద్‌పూర్(309), కన్నూర్(317), బెరైలీ(323), రాజ్‌కోట్(325), గోరక్‌పూర్(328), రాయ్‌పూర్(329), విజయవాడ(331), అసన్‌సోల్(334), మైసూర్(337), తిరుప్పూర్(367), డెహ్రాడూన్(388), సహరన్‌పూర్(395), మలప్పురం(401), అమృత్‌సర్(403), కోటా(411), గౌహతి(430), శ్రీనగర్(431), దుర్గ్-బిలాయ్‌నగర్(443), మొరాదాబా దు(448), తిరుచురాపల్లి(461), భువనేశ్వర్(464), ధన్‌బాదు(468), హుబ్లీ-దార్వాడ్(472), జలంధర్(473), కెల్లమ్(481), సోలాపూర్(490) పట్టణాలు తొలి 500 నగరాల జాబితాలో ఉన్నాయి. వీటితో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన గుంటూరు(580వ స్థానం), వరంగల్(607), నెల్లూరు(674), తిరుపతి(762), కర్నూలు(785), రాజమండ్రి(912వ స్థానం) పట్టణాలు జాబితాలో చోటు చేసుకున్నాయి.

అల్పాదాయ దేశాల్లో పెరగనున్న పట్టణ జనాభా:

అభివృద్ధి చెందిన అధిక ఆదాయ దేశాల జనాభాతో పోల్చితే అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో పట్టణ జనాభా అధికంగా పెరుగుతుందని అంచనా వేశారు. 2100 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పట్టణ జనాభా రెట్టింపు అవుతుందని విశ్లేషించారు. 2100 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభా 2.5 బిలియన్లు పెరిగి 106 శాతం వృద్ధిని చూపిస్తాయని వెల్లడించారు. పట్టణ జనాభా అమెరికా, యూరోప్ దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో 122 మిలియన్ల పట్టణ జనాభా తగ్గవచ్చని తెలుస్తున్నది.

పల్లెను వదిలి పట్నం బాటను పట్టనున్న వలస బతుకులతో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు మసకబారి ఆహార అభద్రత రాజ్యమేల వచ్చు. నగరాల వెలుగున ఆకర్షణలతో పట్టణాల చుట్టు మురికి కూపాలు వెలుస్తున్నాయి. నగరాల ఆకాశహర్మ్యాల పునాదుల్లో శ్రామికవర్గ అస్థిపంజరాలు చెమట చుక్కల వాసన వస్తున్నది. పని, పిల్లల చదువులు, చిరు వ్యాపారం, పండ్ల బండి, నిర్మాణ రంగం, పరిశ్రమల్లో కూలీలు, అసంఘటిత రంగ శ్రమలు, వీధి వ్యాపారాలు లాంటి కారణాలతో గ్రామీణ భారతం పట్టణాలకు పయనం అవుతున్నది. రాబోయే రోజుల్లో పల్లెలు అంతరిస్తూ పట్టణ విస్తీర్ణాలు పెరగనున్నాయి. గ్రామ నగర సమతుల్యత దెబ్బతిన్నపుడు సుస్థిరాభివృద్ధి కుంటుపడి, సమాజంలో అశాంతి రెక్కలు విప్పవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఇంటర్ పరిక్షలకు ఫీజు గడువు నవంబర్ 30

హైదరాబాద్ నవంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: తెలంగాణ ఇంటర్ పబ్లిక్ ఎగ్జామ్స్‌కు సంబంధించి పరీక్ష ఫీజును ఈ నెల 14 నుంచి 30వ తేదీ లోపు స్వీకరించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు గతంలో ఫెయిలైన విద్యార్థులు, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించొచ్చని బోర్డు తెలిపింది. వచ్చే ఏడాది మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలను నిర్వహించనున్నారు.ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులు రూ. 500 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ గ్రూపుల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం అదనంగా రూ. 210 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ. 710 చెల్లించాలి.రూ. 100 ఆలస్యం రుసుంతో డిసెంబర్ 2 నుంచి 6వ తేదీ మధ్యలో చెల్లించొచ్చు. రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 8 నుంచి 12వ తేదీ మధ్యలో చెల్లించొచ్చు. రూ. 1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 14 నుంచి 17వ తేదీ వరకు, రూ. 2000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 19 నుంచి 22వ తేదీ మధ్యలో చెల్లించొచ్చని అధికారులు పేర్కొన్నారు.

ఈనెల 18 నుంచి ఏపీలో భారీ వర్షాలు

అమరావతి: నవంబర్ 14:ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని ఉయదగిరి, కావలి, గూడూరు నియోజకవర్గాల్లో కూడా భారీ వర్షం పడుతున్నాయి.

అయితే ఆ రాష్ట్రంలో మరోసారి వర్షాలు కురవనున్నాయి. ఈనెల 16న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నవంబర్ 18 నుంచి వర్షాలు కురువనున్నాయని పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరు మృతి..

శ్రీకాకుళం , నవంబర్ 14:జిల్లాలోని నందిగాం మండలం పెద్దినాయుడుపేట జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. పలాసకు చెందిన వైద్యుడు రమేష్ తన కుటుంబంతో విశాఖపట్నం నుండి పలాస వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. నిద్రమత్తులో ఉన్న కారణంగా కారు డివైడర్ ను ఢీకొనడంతో వైద్యుడు రమేష్, అతని కుమారుడు సంకల్ప్ ఈ ప్రమాదంలో మృతిచెందగా.. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని పలాస ఆస్పత్రికి చికిత్సకు తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిజామాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య

నిజామాబాద్, నవంబర్ 14: నిజామాబాద్ పట్టణంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. ఆదివారం సాయంత్రం ప్రైవేటు హాస్టల్ పైనుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన అక్షిత నిజామాబాద్ సమీపంలోని విజయ్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. తాను ఉంటున్న హాస్టల్ పైనుంచి దూకింది. గుర్తించిన హాస్టల్ సిబ్బంది ఆమెను హుటాహుటిన నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థిని మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది.

మోరెనా వ్యవసాయ మేళాకు రెండో రోజూ ఆదరణ! రైతులతో కిక్కిరిసిన ఎగ్జిబిషన్



న్యూఢిల్లీ, నవంబర్ 14: కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మధ్యప్రదేశ్‌లోని మోరెనాలో నిర్వహించిన మూడు రోజుల మెగా వ్యవసాయ ప్రదర్శన, ఎగ్జిబిషన్, శిక్షణా కార్యక్రమానికి ఈ రోజు రెండవ రోజు కూడా వేలాది మంది రైతులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. సహజ వ్యవసాయ విధానం రైతులు సౌభాగ్యానికి బాటలు వేస్తుందని ఆయన అన్నారు. అడవిలో సహజసిద్ధంగా మొక్కలు ఎలా పెరుగుతాయో, అదే విధంగా రైతులు పొలాల్లో గో ఆధారితమైన సహజ పద్ధతిలో పంటలను సాగు చేయడం ద్వారా ఉత్పత్తిని పెంచుకోవచ్చని, తమ భూముల సారాన్ని కూడా పెంచుకోవచ్చని అన్నారు.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి, స్థానిక పార్లమెంటు సభ్యుడు అయిన నరేంద్ర సింగ్ తోమర్, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాస్ చౌదరి, మధ్యప్రదేశ్ మంత్రి భరత్ సింగ్ కుష్వాహ, జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) చీఫ్ జనరల్ మేనేజర్ నిరుపమ్ మెహ్రోత్రా, పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా వర్చువల్ పద్ధతిలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా, స్థానిక గిరిజనుల అభివృద్ధి కోసం పహాడ్‌గఢ్‌లో ఏర్పాటు చేసిన నాబార్డ్ ప్రాజెక్ట్‌ను కేంద్రమంత్రి తోమర్ ప్రారంభించారు, అలాగే మోరేనాలో సేంద్రియ విత్తన క్షేత్రానికి హైటెక్ నర్సరీ-టిష్యూ కల్చర్ లేబరేటరీకి శంకుస్థాపన చేశారు.

మోరీనాలోని డాక్టర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మెగా వ్యవసాయ ప్రదర్శన-ఎగ్జిబిషన్‌కు వచ్చిన రైతులకు సహజ వ్యవసాయం ప్రాముఖ్యతను గుజరాత్ గవర్నర్ వివరించారు. ఎరువుల సబ్సిడీ కోసం భారత ప్రభుత్వం సంవత్సరానికి రూ. రెండున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. నిజానికి ఈ మొత్తాన్ని దేశంలోని ఇతర అభివృద్ధి పనులకు ఉపయోగించే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం బాటన నడిస్తే, రసాయనిక ఎరువులతో వ్యవసాయం వల్ల తలెత్తే నష్టాన్ని కూడా నివారించవచ్చని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు ఆదాయం పెరగడంతోపాటు 70 శాతం వరకు నీరు ఆదా అవుతుందని అన్నారు.

ప్రత్యేక అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ దేశమంతటికి రైతు తిండి పెడుతున్నాడంటే, ఇంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండబోదని అన్నారు. నేడు భారతదేశం పేరు, ప్రఖ్యాతులు ప్రపంచమంతటా వ్యాపిస్తున్నాయంటే, అందుకు రైతులే ప్రధాన కారణమని అన్నారు. గతంలో అంటే,.. 2013-14 వరకు రూ. 21,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ శాఖ బడ్జెట్ ఇప్పుడు దాదాపు ఆరు రెట్లు పెరిగి కోటి 24లక్షల రూపాయలకు చేరిందని, రైతుల కోసం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని, రైతులు కూడా ఉత్పత్తిని పెంచుతున్నారని సింధియా చెప్పారు. 2013-14 సంవత్సరంతో పోలిస్తే దేశంలో ఆహార ధాన్యాల్లో, ఉద్యానవన సాగులో రికార్డు స్థాయి ఉత్పత్తి జరుగుతోందని అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా ఆవిర్భించవిం దని, పూల సాగులో రెండవ స్థానంలో, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉందని అన్నారు.

మరో ప్రత్యేక అతిథి, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాస్ చౌదరి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు భారీ ఎత్తున అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు, వారికి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పారు. దేశాన్ని ఆత్మనిర్భరభారత్‌గా తీర్చిదిద్దాలంటే రైతులు నిలదొక్కుకుని స్వావలంబన పొందేలా చూడాలన్నారు. నేడు రైతులు తక్కువ వడ్డీకి సాధారణ రుణాలు పొందుతూ ఉండటం, వారి కష్టాలను తగ్గించిందని చెప్పారు. చిన్న భూ కమతాలు కలిగిన రైతుల కోసం 10,000 కొత్త వ్యవసాయ ఉత్పత్తిదార్ల సంఘాలను ఏర్పాటు చేయడంతో సహా వ్యవసాయ అభివృద్ధికోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని కేంద్రమంత్రి చెప్పారు.

మూడు రోజుల మెగా కృషి మేళాలో రైతులు వివిధ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నారు. రేపు కూడా శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. గిరిజనుల అభివృద్ధి కోసం రూ.3.75 కోట్లతో నాబార్డ్ చేపడుతున్న ప్రాజెక్టును నేటి ప్రధాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి తోమర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన కుటుంబాలకు టూల్‌కిట్‌లను ఆయన పంపిణీ చేశారు. దీంతో గిరిజనుల జీవన ప్రమాణాలు మారుతాయని, వారి ఆదాయం పెరుగుతుందని తోమర్ అన్నారు. గిరిజన అభివృద్ధి ప్రాజెక్ట్ కోసం మోరెనా జిల్లాలోని పహాడ్‌గఢ్‌ను నాబార్డ్ ఎంపిక చేసింది, ఎందుకంటే ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులలో ఎక్కువ మంది సహారియా సమూహానికి చెందినవారు. సహారియా తెగను ఆదిమ తెగగా భారత ప్రభుత్వం గుర్తించింది. నీటి వనరుల అభివృద్ధి ప్రాజెక్టు కింద గొట్టపు బావులతో పాటు పంపుసెట్లు, డ్రిప్‌లు, ప్లాస్టిక్ డ్రమ్ములు, పొలం కుంటలు, పైపులు ఏర్పాటు తదితర కార్యక్రమాలకు ఆమోదం లభించింది. దీంతో పాటు ఉద్యానవన సాగు, అటవీ మొక్కలను పంపిణీ చేయనున్నారు. భూసారం, నీటి సంరక్షణ కింద కార్యకలాపాలు, 25 యూనిట్ల చొప్పున పౌల్ట్రీ-మేకల పెంపకం ప్రాజెక్టులను కూడా ఆమోదించారు.

స్వయం సహాయక సంఘం మహిళలకు అవగాహన కార్యక్రమాలు, పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి ఆదాయ నముపార్జనా కార్యకలాపాలు, అప్పడాల తయారీ, స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు, బ్యాంకు లింకేజీ వంటి కార్యక్రమాలను మంజూరు చేశారు. ఆరోగ్య శిబిరాలు, పశు ఆరోగ్య శిబిరాలు, కూరగాయల తోటలు, వ్యవసాయ ఉత్పత్తిదార్ల సంఘాల (ఎఫ్.పి.ఒ.ల) ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా ఆమోదం లభించింది. గిరిజన కుటుంబాల సమగ్ర అభివృద్ధి, వారి భాగస్వామ్యం, సామర్థ్యాల వినియోగం ఆధారంగా వారి స్థిరమైన ఆదాయ ఉత్పత్తికి కొత్త నమూనాలను రూపొందించడం ఈ నమూనాల లక్ష్యంగా నిర్దేశించారు. గిరిజన అవసరాలు. గ్రామ స్థాయిలో గిరిజన సంస్థలను సృష్టించడం ద్వారా సామర్థ్య పెంపుదల, వివిధ సంఘాల కోసం విధాన రూపకల్పనలో పాల్గొనడం, వారి సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాలు చేపట్టారు..

ఎగుడు దిగుడు నేలల్లో భూసారాన్ని పునరుద్ధరించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మోరెనాలో జాతీయ విత్తన సంస్థ (ఎన్.ఎస్.సి.) ఆధ్వర్యంలో సేంద్రీయ విత్తన క్షేత్రం కోసం అధునాతన (హైటెక్) నర్సరీ, టిష్యూ కల్చర్ లేబరేటరీ నిర్మాణానికి కేంద్రమంత్రి తోమర్ శంకుస్థాపన చేశారు. ఇందుకోసం గడోరా, జఖౌనా, రితోరా ఖుర్ద్, గూర్జా గ్రామాల్లో 885.34 హెక్టార్ల భూమిని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు కేటాయించింది.

కోటి రూపాయల వ్యయంతో టిష్యూ కల్చర్ ల్యాబ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. ఉద్యానవన సాగు సమగ్ర అభివృద్ధి పథకం (ఎం.ఐ.డి.హెచ్.) కింద రెండున్నర కోట్ల రూపాయలతో టిష్యూ కల్చర్ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. ఈ ల్యాబ్ సంవత్సరానికి సుమారు 30 లక్షల మొక్కలను ఉత్పత్తి చేస్తుంది. అధిక దిగుబడినిచ్చే, వ్యాధి రహిత మొక్కలను పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ద్వారా వాణిజ్య, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ఇది దోహదపడుతుంది. వెదురు, అరటి, స్ట్రాబెర్రీ, లెమన్ గ్రాస్, సిట్రోనెల్లా తదితర మొక్కలను ఈ ల్యాబ్‌లో ఉత్పత్తి చేయనున్నారు. దీని గురించి జాతీయ విత్తన సంస్థ (ఎన్.ఎస్.సి.) డైరెక్టర్ సాహు సవివరంగా సమాచారం ఇచ్చారు.

సీతాలమాత స్వయం సహాయక సంఘం (ఎస్.హెచ్.జి.) మహిళలకు రూ. 2 కోట్లు అందించారు. స్వల్పకాలిక రుణం కింద కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా మధ్యప్రదేశ్ గ్రామీణాభివృద్ధి బ్యాంకు మంజూరు చేసిన రూ. 4.56 లక్షల మొత్తానికి చెక్కును కూడా మంత్రి అందజేశారు. మరిన్ని ఎక్కువ చిరుధాన్యాల ఉత్పత్తికి వాటి ప్రాసెసింగ్‌కు ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. దీనితో పాటు, చిరుధాన్యాలతో అప్పడాల తయారీలో శిక్షణకు సహాయం అందించారు. డ్రోన్ల కోసం ఎఫ్.పి.ఒ.ల ద్వారా గ్రాంటును అందించారు. భమూర్ సమీపంలోని తిగ్రా గ్రామంలో ఏర్పాటు చేసిన వంగడాల మెరుగుదల కేంద్రంలో 14 మంది లబ్ధిదారులకు ట్యాబులను కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ అందజేశారు.

మోరెనాలో నిర్వహిస్తున్న మెగా వ్యవసాయ మేళా, ఎగ్జిబిషన్ సందర్భంగా 143 ప్రదర్శన శాలలను మోరెనాలో జాతీయ విత్తన సంస్థ (ఎన్.ఎస్.సి.) ఆధ్వర్యంలో సేంద్రీయ విత్తన క్షేత్రం కోసం అధునాతన (హైటెక్) నర్సరీ, టిష్యూ కల్చర్ లేబరేటరీ నిర్మాణానికి కేంద్రమంత్రి తోమర్ శంకుస్థాపన చేశారు. ఇందుకోసం గడోరా, జఖౌనా, రితోరా ఖుర్ద్, గూర్జా గ్రామాల్లో 885.34 హెక్టార్ల భూమిని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకు కేటాయించింది.

కోటి రూపాయల వ్యయంతో టిష్యూ కల్చర్ ల్యాబ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. ఉద్యానవన సాగు సమగ్ర అభివృద్ధి పథకం (ఎం.ఐ.డి.హెచ్.) కింద రెండున్నర కోట్ల రూపాయలతో టిష్యూ కల్చర్ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. ఈ ల్యాబ్ సంవత్సరానికి సుమారు 30 లక్షల మొక్కలను ఉత్పత్తి చేస్తుంది. అధిక దిగుబడినిచ్చే, వ్యాధి రహిత మొక్కలను పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ద్వారా వాణిజ్య, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ఇది దోహదపడుతుంది. వెదురు, అరటి, స్ట్రాబెర్రీ, లెమన్ గ్రాస్, సిట్రోనెల్లా తదితర మొక్కలను ఈ ల్యాబ్‌లో ఉత్పత్తి చేయనున్నారు. దీని

ఒక్క ఛాన్స్.. ఒకే ఒక్క ఛాన్స్ అంటోన్న .. పవన్ కల్యాణ్

అమరావతి: నవంబర్ 14:ఒక్కఛాన్స్ ఇవ్వండి..మార్పు అంటే ఏంటో చూపిస్తామంటుననారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. విజయనగరం జిల్లా గుంకలాంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. మెరుగైన భవిష్యత్ కోసం జనసేనపై నమ్మకం ఉంచాలని, తనపై నమ్మకం ఉంచితే గూండాలతో అయినా పోరాడతానని పవన్ ఉద్ఘాటించారు. ఉత్తరాంధ్ర జనసైనికులు కేసులకు భయపడొద్దని, కేసులు పెడితే తాను కూడా వస్తానని అన్నారు. రాజధాని పేరిట వైసీపీ ప్రభుత్వం చేస్తున్న వంచనను ఉత్తరాంధ్ర ప్రజలు ఇకనైనా తెలుసుకోవాలని, ఉత్తరాంధ్ర ప్రజానీకానికి బలమైన రాజకీయ అధికారం దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవినీతిపై రాజకీయ పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. యువతీయువకులు తమ శక్తిని అవినీతి రహిత సమాజం ఏర్పాటు కోసం ఉపయోగించాలని అన్నారు. విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన పవన్ కల్యాణ్ కు ఘనస్వాగతం లభించింది. విశాఖ-విజయనగరం మార్గంలో ఆనందపురం సెంటర్ వద్ద పవన్ ను గజమాలతో సత్కరించారు. గుంకలాలంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద కాలనీ. 397 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. అయితే ఇక్కడ ఇళ్ల నిర్మాణం సరిగా సాగడంలేదని జనసేన ఆరోపిస్తోంది.

శ్రీవారి సర్వదర్శనానికి 40గంటలు.. ఫొటోగ్రాఫర్ల కెమెరాలు హుండీలో వేసిన అధికారులు

అమరావతి: నవంబర్ 14:భక్తుల రద్దీతో తిరుమల కిటకిటలాడుతోంది. స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. సర్వదర్శనానికి దాదాపు 40 గంటలు పడుతోందని అధికారులు తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతోందని వివరించారు. ఆలయం ముందు భక్తులను ఇబ్బంది పెడుతున్న ఫొటోగ్రాఫర్లను కట్టడి చేయడానికి దేవస్థానం విజిలెన్స్ సిబ్బంది చర్యలు చేపట్టారు. అనుమతి లేకుండా గుడి ముందు ఫొటోలు తీస్తున్న వారి నుంచి కెమెరాలు లాక్కుని హుండీలో వేశారు. మరోసారి దొరికితే చర్యలు తప్పవని ఫొటోగ్రాఫర్లను అధికారులు హెచ్చరించారు.శని, ఆదివారాల్లో తిరుమల కొండలు భక్తజన సంద్రంగా మారాయి. శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులతో క్యూ కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. శనివారం మొత్తం 57,104 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, 32 వేల మంది తలనీలాలు ఇచ్చారని టీటీడీ అధికారులు చెప్పారు. హుండీల ఆదాయం రూ.4.66 కోట్లు వచ్చిందని వెల్లడించారు.

శాస్త్రోక్తంగా శ్రీవారి స్నపన తిరుమంజనం

తిరుమల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): కార్తీక వనభోజనం నందర్భంగా తిరుమలలోని వైభవోత్సవ మండపంలో శాస్త్రోక్తంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో పార్వేటి మండపం వద్ద కార్తీక వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కార్తీక వనభోజనాన్ని టీటీడీ రద్దు చేసింది.

వన భోజనాలు రద్దు చేసినప్పటికీ స్వామివారికి ఎప్పటిమాదిరిగానే

వైభవోత్సవ మండపంలో స్నపన తిరుమంజనం వైభవంగా చేపట్టారు. ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనములతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

జి20 సభ్యత్వ దేశాల నేతల శిఖర సమ్మేళనం

న్యూఢిల్లీ, నవంబర్ 14:ఇండోనేషియా అధ్యక్షత న జరుగనున్న పదిహేడో జి20 సభ్యత్వ దేశాల నేత ల శిఖర సమ్మేళనం లో పాలుపంచుకోవడం కోసం 2022 నవంబర్ 14-16 తేదీ ల మధ్య కాలం లో ఇండోనేషియా లోని బాలి ని నేను సందర్శించనున్నాను.

బాలి శిఖర సమ్మేళనం జరిగే క్రమం లో, ప్రపంచాని కి ఆందోళనకరం గా మారినటువంటి ప్రపంచ వృద్ధి ని పునరుద్ధరింప చేయడం, ఆహార భద్రత, శక్తి భద్రత, పర్యావరణం, ఆరోగ్యం మరియు డిజిటల్ ట్రాన్స్ ఫర్ మేషన్ ల వంటి కీలక అంశాల పై నేను జి20 సభ్యత్వ దేశాల కు చెందిన ఇతర నేతల తో విస్తృత స్థాయి చర్చల లో పాలుపంచుకొనున్నాను. జి20 శిఖర సమ్మేళనం జరిగే కాలం లో, నేను ఆ సమావేశాల లో పాల్గొనే ఇతర దేశాల నేతల తో భేటీ కావడం తో పాటు గా భారతదేశం యొక్క ద్వైపాక్షిక సంబంధాల లో పురోగతి అంశం పై వారి తో నేను సమీక్ష ను చేపడుతాను. 2022 నవంబర్ 15వ తేదీ న బాలి లో ఏర్పాటయ్యే ఒక స్వాగత కార్యక్రమం లో పాల్గొని భారతీయ సముదాయాన్ని ఉద్దేశించి ప్రసంగించాలని నేను ఆశ పడుతున్నాను.

మన దేశాని కి మరియు మన పౌరుల కు ఒక ముఖ్యమైనటువంటి సందర్భమా అన్నట్లు గా, జి20 అధ్యక్ష బాధ్యతల ను ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ జోకో విడోడో బాలి శిఖర సమ్మేళనం యొక్క ముగింపు కార్యక్రమం లో భారతదేశాని కి అప్పగించనున్నారు. భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతల ను 2022 డిసెంబర్ 1వ తేదీ నాటి నుండి అధికారికం గా స్వీకరించనుంది. వచ్చే సంవత్సరం లో జరుగనున్న మన జి20 శిఖర సమ్మేళనాని కి నేను జి20 సభ్యత్వ దేశాల ను మరియు ఇతర ఆహ్వానితుల ను స్వయం గా ఆహ్వానించనున్నాను కూడా.

జి20 శిఖర సమ్మేళనం సందర్భం లో నేను జరపనున్న భేటీల లో భాగం గా, భారతదేశం యొక్క కార్యసాధనల ను మరియు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళ ను సామూహికం గా పరిష్కరించడం కోసం మన అచంచల వచనబద్ధత ను ప్రముఖం గా ప్రకటించనున్నాను. జి20 కి భారతదేశం అధ్యక్షత అనేది "వసుధైవ కుటుంబకమ్" లేదా "ఒక ధరిత్రి-ఒక కుటుంబం-ఒక భవిష్యత్తు" అనే ఇతివృత్తం ఆధారం గా ఉండబోతోంది. ఈ ఇతివృత్తం న్యాయబద్ధమైన వృద్ధి మరియు అందరి కి ఉమ్మడి భవిష్యత్తు అనేటటువంటి సందేశాని కి ప్రతీక గా ఉంటుంది.

తెలుగు రాష్ట్రాల్లో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

హైదరాబాద్, నవంబర్ 14:। కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలకు చేరుకుని కార్తీక దీపారాధన చేశారు. విశేష సంఖ్యలో భక్తులు వస్తుండటంతో శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. కార్తీక సోమవారం పరమశివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో విశేష సంఖ్యలో భక్తులు శివాలయాలను దర్శించుకుని దీపాలను వెలిగిస్తున్నారు.

ఇవాళ మూడవ కార్తీక సోమవారం. ఈ నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని శివలాయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయాన్నే భక్తులు శైవక్షేత్రాలకు తరలివెళ్లి కార్తీకదీపారాధన గావించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. వేములవాడ రాజన్న దర్శనానికి సుమారు 6 గంటల సమయం పట్టనున్నది. మూడో కార్తీక సోమవారం సందర్భంగా ఆలయ ముందు భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

శ్రీశైలం మల్లన్న ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపారాధన చేస్తున్నారు. గంగాధర మండపం, ఉత్తర శివమాడ వీధిలో కార్తీక దీపాలను వెలిగిస్తున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామి వారి అలంకార దర్శనానికే భక్తులను అనుమతిస్తున్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి, కపిలతీర్థం సహా ఇతర శైవాలయాలు భక్తులతో నిండిపోయాయి. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయానికి కూడా భక్తులు పోటెత్తారు. అన్నవరం సత్యదేవుడి ఆలయంలో అర్ధరాత్రి నుంచే వ్రతాలు, దర్శనాలు ప్రారంభమయ్యాయి. రాజమండ్రిలో స్నానఘట్టాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పుష్కర ఘాట్, మార్కండేయ ఘాట్, కోటిలింగాల ఘాట్, గౌతమి ఘాట్‌లలో పెద్దసంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు.

రసవత్తరంగా మారబోతున్న ఏపీ రాజకీయాలు

అమరావతి నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ రాజకీయాలు రసవత్తరంగా మారబోతున్నాయి. నిజానికి మరో ఏడాదికి పైగా ఎన్నికలకు సమయం ఉన్నా ఇప్పటినుంచే అన్ని పార్టీలు సర్దుకుంటున్నాయి. అదే సమయంలో రాజకీయ జీవులు కూడా తమ భవిష్యత్తుకు సంబంధించి ఆలోచనలు చేస్తున్నరు. తాము ఏ పార్టీలో ఉంటే వచ్చే ఎన్నికల్లో నెగ్గగలమన్న దాని మీద ఎవరి మటుకు వారు లెక్కలు వేసుకుంటున్నారు.అధికార వైసీపీలో చూస్తే 151 మంది ఎమ్మెల్యేలతో పాటు మరో అయిదారుగురు మద్దతు ఇచ్చే వారు ఉన్నారు. వీరందరికీ వచ్చే ఎన్నికల్లో వైసీపీ టికెట్లు లభిస్తాయని ఎవరూ అనుకోవడంలేదు. సగానికి సగం మందికి టికెట్లు రావు అని ప్రచారం సాగుతోంది. డిసెంబర్ లో వైసీపీ నిర్వహించే వర్క్ షాప్ లో ఆ విషయం మీద ఒక స్పష్టత వస్తుందని అంటున్నారు.ఇక ఇప్పటికే అధినాయకత్వం నుంచి వస్తున్న సూచనలు సంకేతాలను ఆధారం చేసుకుని తమకు టికెట్లు రావు అని భావిస్తున్న వారు వచ్చినా గెలవమని అంచనా కడుతున్న వారు ప్రత్యర్థి పార్టీలు రాజకీయంగా బలంగా ఉన్నాయని లెక్కలేసుకుంటున్న వారు వైసీపీ గూడు దాటి బయటకు వెళ్లాలని దాదాపుగా నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఏపీ వ్యాప్తంగా చూసుకుంటే వీరి సంఖ్య పాతిక నుంచి ముప్పయి దాకా ఉండవచ్చు అని అంటున్నారు.మరి ఎవరెవరు పార్టీని వీడతారు వారి పరిస్థితి ఏమిటి. వారిని ఆకర్షిస్తున్న పార్టీలు ఏమిటి అన్న దాని మీద వైసీపీ కూడా గట్టి నిఘా పెట్టినట్లుగా చెబుతున్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అధికార పార్టీలో కుదుపు ఉండే అవకాశం ఉంది అని అంటున్నారు. అక్కడ జనసేన టీడీపీ రెండూ కూడా వేటికవే బలంగా ఉన్నాయి. ఇక పొత్తులు కనుక కుదిరితే వార్ వన్ సైడ్ అయినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు.దాంతో ఆయా జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో నేతలు పార్టీ మారుతారు అని గుసగుసలు అయితే అధికార పార్టీలో ఉన్నాయి. దాంతో పాటుగా గుంటూరు నుంచి క్రిష్ణా జిల్లాల నుంచి కూడా పార్టీ మారే వారు ఉండవచ్చు అని తెలుస్తోంది. ఇక విశాఖ నుంచి కనీసంగా ఇద్దరు ముగ్గురు వైసీపీ నేతలు పక్క చూపులు చూస్తారని అంటున్నారు. అదే విధంగా విజయనగరం శ్రీకాకుళం జిల్లాల నుంచి కూడా పార్టీ మారే వారు ఉన్నారని ప్రచారం అయితే సాగుతోంది.చిత్రమేంటి అంటే వీరిలో మాజీ మంత్రులు కూడా ఉన్నారు. వీరు తాజా మాజీలా లేక సీనియర్ మాజీలా అన్నది తెలియాల్సి ఉంది. మరో వైపు చూస్తే వైసీపీ కూడా ఇంటలిజెన్స్ వర్గాల నుంచి ఎవరెవరు పార్టీ నుంచి ఫిరాయిస్తారు అన్న కీలకమైన సమాచారం తెప్పించుకుంటోంది అన్న ప్రచారం సాగుతోంది. అలాగే అనుమానం ఉన్న వారి మీద నిఘా కూడా పెడుతుననరని అంటున్నారు.నిజానికి చాలా మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారు. కొందరితే రాజకీయ సామాజిక తన ప్రాంతాల పరిస్థితుల కారణంగా ఈసారి వైసీపీ నుంచి గెలవలమని భావిస్తున్నారు అని అంటున్నారు. దాంతో వారు తమ భవిష్యత్తుని చూసుకునేందుకు జంప్ చేస్తారని అంటున్నారు. అయితే జనసేన టీడీపీల మధ్య పొత్తులు కనుక కుదిరితే అపుడు ఒక క్లారిటీ వస్తుందని భావిస్తున్నారుట.అంతవరకూ లోపాయికారిగానే వ్యవహరిస్తూ ప్రత్యర్థి పార్టీలలో తమ స్థానాన్ని సేఫ్ జోన్ లో ఉంచుకోవడానికి చూస్తున్నారు అని చెబుతున్నారు. ఏది ఏమైనా ఇది ప్రచారంగా బయటకు వచ్చినా ఒక పార్టీ నుంచి ఏకంగా ముప్పయి మంది దాకా ఎమ్మెల్యేలు బయటకు వెళ్ళడం అంటే అతి పెద్ద కుదుపుగానే చూడాలి. మరి వైసీపీలో నిజంగా ఆ పరిస్థితి ఉందా. అంతమంది గోడ దాటుతారా. ఇది కేవలం పుకారు మాత్రమేనా అంటే రానున్న రోజులలో జరగబోయే పరిణామాలే దీనికి జవాబు చెబుతాయని అంటున్నారు.

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ కృషి విజ్ఞాన కేంద్రాల 29వ ప్రాంతీయ కార్యశాలను ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్

న్యూఢిల్లీ, నవంబర్ 14:మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ కృషి విజ్ఞాన కేంద్రాల (కేవీకేలు) 29వ ప్రాంతీయ కార్యశాలను మధ్యప్రదేశ్‌లోని మొరేనాలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ ఉ రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ తోమర్ మాట్లాడారు. వ్యవసాయ రంగం వస్తుతమైనది, సవాళ్లతో కూడుకున్నదని, ముంగిపు లేనిదని, తరతరాల పాటు కొనసాగుతుందని చెప్పారు. దేశ వ్యవసాయం అభివృద్ధి కోసం అన్ని కేవీకేలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు అసాధారణ సహకారం అందిస్తున్నారంటూ అభినందించారు.ప్రజలు వ్యవసాయం వైపు అడుగు వేయాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, ఇందుకోసం అందరితో పాటు శాస్త్రవేత్తలు, రైతులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభించిందని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశ వ్యవసాయ భూమి సారవంతమైనదని, భారతదేశం ఒక వ్యవసాయ దేశం. ఆహార ఉత్పత్తి పరంగా మనది ప్రత్యేక స్థానమని వివరించారు. రైతుల ప్రయోజనాలపై మాట్లాడుతూ, ఇప్పుడు రైతులకు పూర్తి అవగాహన ఉందన్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరిస్తూ, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు వరం వంటిదని, ప్రతి రైతూ దానిని సద్వినియోగం చేసుకోవాలని తోమర్ సూచించారు. గత ఆరేళ్లలో, ఈ పథకం కింద రైతులకు రూ.1.24 లక్షల కోట్ల పరిహారం అందించారు.వ్యవసాయ రంగంలో ఎదరయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం మన వ్యవసాయ శాస్త్రవేత్తల బాధ్యత అని శ్రీ తోమర్ చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన ప్రపంచ దేశాలు, వ్యవసాయ ఆహారానికి సంబంధించిన అంశాలపై భారత్‌తో చర్చిస్తున్నాయని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తులు, పాల ఉత్పత్తి, ఆహార శుద్ధిలో మన దేశం ప్రపంచంలోనే నాయకత్వ స్థానంలో ఉందని, నిరంతరం అభివృద్ధి చెందుతూ ఉందని కేంద్ర మంత్రి వివరించారు.చిత్రకూట్‌లో ఉన్న దీనదయాళ్ పరిశోధన సంస్థ నిర్వాహక మంత్రి శ్రీ అభయ్ మహాజన్, గ్వాలియర్‌లోని ఆర్‌వీఎస్ వ్యవసాయ విశ్వవిద్యా లయం ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్‌కే రావు, ఝాన్సీలోని ఆర్‌ఎల్‌బీకే వ్యవసా య విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఏకే సింగ్, ఇక్రా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (వ్యవసాయ విస్తరణ) డాక్టర్ వీపీ చాహల్, తదితరులు కూడా ఈ సందర్భంగా ప్రసంగించారు. డా. వైపీ సింగ్, డా.డీపీ శర్మ, డా.అజయ్ వర్మ, డా.ఎస్ఎస్ తోమర్ సహా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోని 81 కేవీకేల సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2023 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ఆయుష్ రంగం మార్కెట్ వాటా 23 బిలియన్ డాలర్లకు చేరుతుంది :శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, నవంబర్ 14:నాగ్‌పూర్ లో ఈరోజు జరిగిన ఆయుర్వేద వ్యాసపీఠం రజతోత్సవంర్ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ మరియు ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి శ్రీ ప్రమోద్ సావంత్, ఆర్ఎస్ఎస్ చీఫ్ శ్రీ మోహన్ భగవత్ ఇతర ప్రముఖ ఆయుర్వేద అభ్యాసకులు, వైద్యులు మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ ఆయుర్వేదం భారతదేశ సుసంపన్నమైన వారసత్వ సంపదగా లభించిందని అన్నారు. ఆయుర్వేదం ఐదు వేల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉందని అన్నారు. స్థానిక సాధికారత అంశానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అమలు చేస్తున్న చర్యలు ఆయుర్వేద వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. ప్రజల జీవితాలను సుసంపన్నం చేసే సామర్థ్యం కలిగిన భారతీయ సంప్రదాయ వైద్య విధానాలకు పూర్వ వైభవం సిద్ధిస్తుందని అన్నారు. ఇతర సంప్రదాయ భారత వైద్య విధానాలతో పాటు ఆయుర్వేద వైద్య విధానానికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తున్నదని శ్రీ సర్బానంద సోనోవాల్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆయుష్ రంగానికి గుర్తింపు లభించిందని అన్నారు. 2023 నాటికి భారతీయ ఆయుష్ రంగం 23 బిలియన్ అమెరికా డాలర్లకు విలువ చేసే మార్కెట్ కలిగి ఉంటుందన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాన్ని ఆయుష్ రంగం నిర్ణయించిన గడువులో చేరుకోవడానికి వీలుగా ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు.

గత 25 సంవత్సరాలుగా ఆయుర్వేద వ్యాసపీఠం నిస్వార్థంగా దేశానికి సేవలు అందిస్తున్న ఆయుర్వేద వ్యాసపీఠం కార్యక్రమాలను మంత్రి అభినందించారు. ఆయుర్వేదంపై అవగాహన కల్పించడానికి ఆయుర్వేద వ్యాసపీఠం ఎనలేని కృషి చేసిందని అన్నారు. శాస్త్రీయ మూల్యాంకన ప్రక్రియ ప్రకారం ఆయుర్వేద వైద్య విద్య , పరిశోధన, శాస్త్రీయ పరిశోధన మరియు ప్రచారం జరగాలని మంత్రి అన్నారు.ఫణులు, వైద్యులు, ఔషధాల ఉత్పత్తిదారులు మరియు ఈ రంగానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ ఈ దిశలో కృషి చేసి ఆయుర్వేద రంగం అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని మంత్రి కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 10,500 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేసిన - ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 14:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో 10,500 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారు.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పర్యటించే అవకాశం గతంలో తనకు లభించిన అవకాశాన్ని గుర్తు చేసుకుంటూ ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. విశాఖపట్నానికి చాలా విశిష్టమైన వాణిజ్య, వ్యాపార సంప్రదాయాలు ఉన్నాయని ప్రధానమంత్రి అన్నారు. పురాతన భారతదేశంలో విశాఖపట్నం ఒక ముఖ్యమైన ఓడరేవుగా వేల సంవత్సరాల క్రితం పశ్చిమాసియా మరియు రోమ్ లకు వాణిజ్య మార్గంలో భాగమని, నేటికీ ఇది భారత దేశ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా నిలిచి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు శంకుస్థాపన చేసి, అంకితం చేయబడిన 10,500 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు - మౌలిక సదుపాయాలు, జీవన సౌలభ్యంతో పాటు, సౌలభ్యంలో కొత్త కోణాలను తెరవడం ద్వారా విశాఖపట్నం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను, ఆత్మనిర్భర్ భారత్ ను సాధించడానికి ఒక మాధ్యమంగా పనిచేస్తాయని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు గురించి కూడా ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్ పట్ల ఆయనకు ఉన్న ప్రేమ, అంకిత భావం అసమానమైనవని అన్నారు.

అది విద్య లేదా వ్యవస్థాపకత, సాంకేతికత లేదా వైద్య వృత్తి ఏదైనా కావచ్చు, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ప్రతి రంగంలో తమకంటూ ఒక ప్రముఖమైన పేరు తెచ్చుకున్నారని ప్రధానమంత్రి కొనియాడారు. ఈ గుర్తింపు కేవలం వృత్తిపరమైన గుణాల వల్ల మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ పూర్వకమైన, ఉల్లాసమైన స్వభావం వల్ల కూడా సాధ్యమైందని, ఆయన పేర్కొన్నారు. ఈరోజు జాతికి అంకితం చేసిన ప్రాజెక్టుల పట్ల ప్రధానమంత్రి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుల ప్రయోజనాలు రాష్ట్రాభివృద్ధిని మరింతగా పెంపొందిస్తాయని, అన్నారు.

"అభివృద్ధి చెందిన భారత దేశాన్ని సాధించాలనే లక్ష్యంతో, ఈ అమృత్ కాలంలో, దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోంది" అని ప్రధానమంత్రి చెప్పారు. అభివృద్ధి మార్గం బహుముఖీయమైనదని ప్రధానమంత్రి వ్యాఖ్యానిస్తూ, ఇది సాధారణ పౌరుని అవసరాలపై దృష్టి సారిస్తుందని, అధునాతన మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికను అందజేస్తుందని తెలియజేశారు. సమ్మిళిత వృద్ధి కి సంబంధించిన ప్రభుత్వ విధానాన్ని ఆయన ప్రత్యేకంగా వివరించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కి గత ప్రభుత్వాలు అనుసరించిన ఏకాకి విధానం వల్ల సరకు రవాణా ఖర్చులు ఎక్కువ కావడంతో పాటు సరఫరా వ్యవస్థలో కుంభకోణాలు చోటుచేసుకున్నాయని ప్రధానమంత్రి విచారం వ్యక్తం చేశారు. సరఫరా వ్యవస్థ, సరకు రవాణా అనేవి, బహు విధ అనుసంధానతపై ఆధారపడి ఉంటాయని, అభివృద్ధి యొక్క సమగ్ర దృక్పథంపై దృష్టి సారిస్తుండటంతో ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొత్త విధానాన్ని అవలంబించిందని, ఆయన వివరించారు. అభివృద్ధికి తమ సమగ్ర దృక్కోణానికి ఈ రోజు చేపట్టిన - ప్రతిపాదిత ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్ లో ఆరు లైన్ల రహదారి; పోర్ట్ కనెక్టివిటీ కోసం ప్రత్యేక రహదారి; విశాఖపట్నం రైల్వే స్టేషన్ సుందరీకరణ; అత్యాధునిక ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వంటి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ సమగ్ర అభివృద్ధి దృక్పథాన్ని పి.ఎం. గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కు అన్వయిస్తూ, ఇది మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయడంతో పాటు ప్రాజెక్టుల వ్యయాన్ని కూడా తగ్గించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. "మల్టీ మోడల్ రవాణా వ్యవస్థ అనేది ప్రతి నగరం యొక్క భవిష్యత్తు అని పేర్కొంటూ, విశాఖపట్నం ఈ దిశలో ఒక అడుగు ముందుకు వేసింది", అని ఆయన అభినందించారు. ఈ అభివృద్ధి పరుగు పందెంలో ఆంధ్రప్రదేశ్, దాని తీర ప్రాంతాలు కొత్త ఉత్సాహం, కొత్త శక్తితో ముందుకు సాగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ వాతావరణ సమస్యల గురించి ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, క్లిష్టమైన ఉత్పత్తులు, ఇంధన అవసరాల కోసం ఎదురౌతున్న సరఫరా వ్యవస్థ అంతరాయం గురించి కూడా వివరించారు. అయితే, ఈ క్లిష్ట సమయాల్లో కూడా, భారతదేశం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖించిందని ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భారతదేశం సాధించిన విజయాలను నిపుణులు ప్రశంసిస్తున్నందున ప్రపంచం దీనిని గుర్తించింది, "భారతదేశం మొత్తం ప్రపంచానికి ఆశాకిరణంగా మారింది. భారతదేశం తన పౌరుల ఆకాంక్షలు మరియు అవసరాలను నిలబెట్టుకుంటూ పని చేస్తున్నందున ఇది సాధ్యమైంది. ప్రతి విధానం మరియు నిర్ణయం సామాన్య పౌరుడి జీవితాన్ని మెరుగుపరచడం కోసమే." అని ఆయన పేర్కొన్నారు. పి.ఎల్.ఐ. పథకం; జి.ఎస్.టి; ఐ.బి.సి. తో పాటు జాతీయ మౌలిక సదుపాయాల వ్యవస్థ భారతదేశంలో పెట్టుబడులు పెరగడానికి కారణమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. అదే సమయంలో పేదల సంక్షేమం కోసం పథకాలను విస్తృతం చేస్తున్నామన్నారు. "ఈ రోజు ఈ అభివృద్ధి ప్రయాణంలో, ఇంతకుముందు అట్టడుగున ఉన్న ప్రాంతాలను సైతం చేర్చడం జరిగింది. అత్యంత వెనుకబడిన జిల్లాల్లో కూడా అభివృద్ధి పథకాలను ఆశావహ జిల్లాల కార్యక్రమం ద్వారా అమలు చేయడం జరుగుతోంది." అని ఆయన అన్నారు. గత రెండున్నరేళ్లుగా తమ ప్రభుత్వం అమలు చేస్తున్న, ప్రజలకు ఉచిత రేషన్, ప్రతి రైతు ఖాతాలో ప్రతి సంవత్సరం 6 వేల రూపాయలు, డ్రోన్, గేమింగ్, అంకుర సంస్థలకు సంబంధించిన నిబంధనల సడలింపు వంటి అనేక చర్యలను కూడా ప్రధానమంత్రి ఈ సందర్భంగా ఉదహరించారు.

సాధించవలసిన లక్ష్యాలు స్పష్టంగా ఉండాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. దీనికి ఉదాహరణగా ఆంధ్రప్రదేశ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా లోతైన జలాల నుంచి ఇంధనాన్ని ఉత్పత్తిని అందించారు. నీలి ఆర్థిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ఈ అంశంపై దృష్టి సారించిందని తెలిపారు. "నీలి ఆర్థిక వ్యవస్థ మొదటి సారి పెద్ద ప్రాధాన్యత అంశంగా మారింది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు అందిస్తున్న కిసాన్ క్రెడిట్ కార్డులు,ఈ రోజు ప్రారంభమైన విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ వంటి చర్యలను ఆయన ప్రస్తావించారు.

భారతదేశ అభివృద్ధిలో సముద్రం శతాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న శ్రీ నరేంద్ర మోదీ సముద్ర తీరం అభివృద్ధికి ముఖద్వారంగా ఉందని అన్నారు. రేవులు ఆధారంగా దేశంలో అభివృద్ధి సాధించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు వేల కోట్ల రూపాయలతో అమలు చేయనున్న ప్రాజెక్టులు నేటి నుంచి మరింత వేగంగా అభివృద్ధి సాధించేందుకు మరింతగా దోహదపడతాయని ఆయన వివరించారు.

'21వ శతాబ్దపు భారతదేశం అభివృద్ధి ప్రణాళిక స్పష్టమైన విధానంతో అమలు జరుగుతోంది " అంటూ ప్రధానమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.. దేశ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై యస్ ఆర్ జగన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, పార్లమెంటు సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు. దాదాపు 450 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్ రోజుకు 75,000 మంది ప్రయాణీకుల అవసరాలు తీరుస్తోంది.ఆధునిక సౌకర్యాలను అందించడం ద్వారా ప్రయాణికులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది.

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ మరియు అప్‌గ్రేడేషన్‌కు పనులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు మొత్తం వ్యయం దాదాపు 150 కోట్ల రూపాయలు. ఫిషింగ్ హార్బర్, అభివృద్ధి ఆధునీకరణ తర్వాత ఫిషింగ్ హార్బర్ సామర్థ్యం రెట్టింపు అవుతుంది. అభివృద్ధి ఆధునీకరణ తర్వాత ఫిషింగ్ హార్బర్ సామర్థ్యం రోజుకు 150 టన్నుల నుండి రోజుకి 300 టన్నులకు పెరుగుతుంది. సురక్షితమైన ల్యాండింగ్ మరియు బెర్తింగ్ మరియు ఇతర ఆధునిక మౌలిక సదుపాయాలు జెట్టీలో వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తాయి, వృధాను తగ్గించి ధరలు మెరుగుపరచడంలో సహాయపడతాయి.

ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రాయ్‌పూర్-విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో ఆంధ్రప్రదేశ్ విభాగానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. 3750 కోట్లకు పైగా వ్యయంతో దీన్ని నిర్మించనున్నారు. ఎకనామిక్ కారిడార్ ఛత్తీస్‌గఢ్ -ఒడిశా పారిశ్రామిక పారిశ్రామిక ప్రాంతాలకు విశాఖపట్నం పోర్ట్, చెన్నై - కోల్‌కతా జాతీయ రహదారికి వేగవంతమైన రవాణా సౌకర్యాన్ని అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశాలోని గిరిజన మరియు వెనుకబడిన ప్రాంతాలకు రాయ్‌పూర్-విశ

మెయిన్‌పురి లోక్‌సభకు నామినేషన్ వేసిన డింపుల్ యాదవ్.. పోలింగ్ ఎప్పుడంటే..!

లక్నో, నవంబర్ 14: మెయిన్‌పురి లోక్‌సభ నియోజకవర్గంలో ఉప ఎన్నిక కోసం సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపీ, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ (44) నామినేషన్ దాఖలు చేశారు. ఈ మధ్యాహ్నం తన భర్త అఖిలేష్ యాదవ్‌తో కలిసి వెళ్లి ఆమె తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె తన మామ, సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్ యాదవ్‌ను గుర్తుచేసుకున్నారు. నేతాజీ (ములాయం) ఆశీర్వాదాలు తమకు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు.

కాగా, గత నెల 10న ములాయం సింగ్ యాదవ్ మరణంతో మెయిన్‌పురి లోక్‌సభ స్థానం ఖాళీ అయ్యింది. దాంతో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తన కుమారుడు డింపుల్ యాదవ్‌ను అక్కడి నుంచి బరిలో దించారు. ఇక్కడ అధికార బీజేపీ తన అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు. ఇక కాంగ్రెస్, బీఎస్పీ, శివలాల్ యాదవ్‌కు చెందిన ప్రగతిశీల్ సమాజ్‌వాది లోహియా పార్టీలు ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నాయా.. లేదా..? అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు.

కాగా, డింపుల్ యాదవ్ 2012లో కన్నౌజ్ పార్లమెంట్ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కన్నౌజ్ ఎంపీగా ఉన్న అఖిలేష్ యాదవ్ ముఖ్యమంత్రి కావడంతో లోక్‌సభ స్థానానికి రాజీనామా చేసి డింపుల్‌ను అక్కడి నుంచి బరిలో దించారు. అయితే 2019లో బీజేపీ అభ్యర్థి సుబ్రత్ పాథక్ చేతిలో డింపుల్ యాదవ్ ఓడిపోయారు. ములాయం మరణంతో ఇప్పుడు ఆమెకు మళ్లీ పార్లమెంటులో అడుగుపెట్టేందుకు మార్గం ఏర్పడింది.

ఇదిలావుంటే, మెయిన్‌పురి పార్లమెంట్ స్థానానికి డిసెంబర్ 5న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ క్రమంలో ఇవాళ మొదలైన నామినేషన్ ప్రక్రియ గడువు ఈ నెల 17తో ముగియనుంది.

శంషాబాద్‌లో ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

హైదరాబాద్, నవంబర్ 14: ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాన్ని శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేనల్ ఎయిర్‌పోర్ట్‌లో సోమవారం అత్యవసర ల్యాండింగ్ చేశారు. విమానం హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు బయలుదేరింది. కడపలో వాతావరణ సరిగా లేకపోవడంతో విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతించలేదు. కొద్దిసేపు విమానాన్ని ఆకాశంలో చక్కర్లు కొట్టిన అనంతరం పైలట్ విమానాన్ని హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

పవన్ కల్యాణ్‌పై మండిపడ్డ మంత్రి జోగి రమేశ్

అమరావతి: నవంబర్ 14:ఏపీ మంత్రి జోగి రమేశ్ జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై మండిపడ్డారు. తాము ఇచ్చిన లే అవుట్ లో నిలబడి మమ్మల్ని ప్రశ్నిస్తున్నావా అంటూ మండిపడ్డారు. సిగ్గులేదా పవన్ కల్యాణ్ అని విరుచుకుపడ్డారు. 2014-19 దాకా ప్రజలకు ఒక్క సెంట్ స్థలం కూడా ఇవ్వలేకపోయారన్న ఆయన. గతంలో చంద్రబాబును చొక్కా పట్టుకుని ఎందుకు అడగలేదని మండిపడ్డారు. దుర్మార్గంగా ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు పవన్ కు ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు. పేదలకు ఇళ్లు ఇస్తుంటే మీకు ఎందుకు కడుపు మంట పవన్ కల్యాణ్ అని మంత్రి ప్రశ్నించారు.

టెస్లా కారు బీభత్సం.. ఇద్దరు మృతి..

న్యూఢిల్లీ, నవంబర్ 14: అమెరికాకు చెందిన ప్రముఖ కార్ల కంపెనీ టెస్లా వై మోడల్ కారు చైనాలో బీభత్సం సృష్టించింది. బ్రేకులు ఫెయిలవడంతో.. కారు అదుపుతప్పి ఇద్దరిపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ వాహనదారుడితో పాటు స్కూల్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో టెస్లా కారు డ్రైవర్ కూడా ఉన్నారు. ఈ ప్రమాద ఘటన నవంబర్ 5వ తేదీన దక్షిణ ప్రావిన్స్‌లోని గ్వాంగ్‌డాన్‌లో చోటు చేసుకుంది.

ఈ ప్రమాదం నేపథ్యంలో టెస్లా కారుపై తీవ్ర విమర్శలు వెలువెత్తాయి. ఈ ప్రమాద ఘటనపై చైనా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చైనాలోని టెస్లా కంపెనీ ఏజెన్సీ నుంచి పోలీసులు వివరణ కోరారు. దీనిపై ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వాహన తయారీదారు మాట్లాడుతూ.. దయచేసి ఎలాంటి పుకార్లు నమ్మొద్దని త్వరలోనే అసలు కారణం బయటపడుతందని తెలిపారు.

ఇండియా పెవిలియన్‌లో భారతదేశంలో అనుసరణ , అనుసరణ సంసిద్ధత దీర్ఘకాలిక వ్యూహంపై ఒక సెషన్‌లో పాల్గొన్న ఎం ఒ ఇ ఎఫ్ సి సి కార్యదర్శి



న్యూఢిల్లీ, నవంబర్ 14:పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎం ఒ ఇ ఎఫ్ సి సి) కార్యదర్శి శ్రీమతి లీనా నందన్ ఈ రోజు సిఓపి 27 లోని ఇండియా పెవిలియన్ లో ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్ స్టిట్యూట్ (టి ఇ ఆర్ ఐ ఎ) నిర్వహించిన 'భారత దేశంలో అనుసరణ, అనుసరణ సంసిద్ధతపై దీర్ఘకాలిక వ్యూహం' అనే అంశంపై జరిగిన సెషన్ లో తన ప్రత్యేక ప్రసంగం చేశారు.

అనుసరణకు ఆర్థిక సహాయం అనివార్య అవసరాన్ని నొక్కి చెబుతూ, శ్రీమతి లీనా నందన్, పారదర్శకత , పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించడానికి గ్లోబల్ బేస్ లైన్ ను అభివృద్ధి చేయడం అనుసరణ సంసిద్ధతను పెంపొందించడంలో కీలకమైన చర్య అని సూచించారు.అభివృద్ధి జోక్యాలలో అనుసరణ తప్పనిసరిగా ముందంజలో ఉండాలని పేర్కొంటూ, "సంస్థాగత ఏర్పాటు, కార్యాచరణ ప్రణాళిక ,వనరుల సమీకరణ, ఇవన్నీ కలిసి నడవాలి. ఒకే కోణం ద్వారా స్థూల చిత్రాన్ని చూడాలి" అని నందన్ అన్నారు. అనుసరణ కోసం సమాజాలను బలోపేతం చేయడానికి సమాచార వ్యాప్తి అవసరాన్ని నందన్ గట్టిగా నొక్కి చెప్పారు. పిపిపి గురించి మాట్లాడేటప్పుడు, మనం దానిని ప్రో ప్లానెట్ పీపుల్ గా పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని, ఇది ప్రధాన మంత్రి ఇచ్చిన స్పష్టమైన పిలుపు అని ఆమె అన్నారు. "మనం ప్రణాళికాబద్ధమైన, సమీకృత పద్ధతిలో సరైన దిశలో ముందుకు సాగగలగాలి. మనకు ఎదురయ్యే సవాళ్ల గురించి మనకు తెలుసు, ఇప్పుడు చర్య తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది" అని ఆమె ప్రసంగం ముగించారు.

90 శాతం విపత్తులు వాతావరణం వాతావరణ మార్పులకు సంబంధించినవేనని ఎన్ డిఎంఎ సభ్య కార్యదర్శి , సిడిఆర్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఇండియన్ కో చైర్ శ్రీ కమల్ కిశోర్ అన్నారు. విపత్తు నష్టం రిస్క్ తగ్గింపు అనుసరణ పనిని తెలియజేయగలదని నొక్కి చెప్పారు. మెరుగైన అంచనా వ్యవస్థలతోపాటుగా, విపత్తు నష్టం తగ్గింపుకు కమ్యూనిటీలతో లోతైన భాగస్వామ్యం కీలకంగా మారిందని శ్రీ కిశోర్ అన్నారు. నష్టం అంచనాలను అప్ డేట్ చేయాల్సిన అవసరాన్ని కూడా ఆయన నొక్కిచెప్పారు.

రిస్క్ లను తెలివిగా ,దృఢంగా మదింపు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ, ఎన్ ఆర్ డి సి ఇండియా ఆఫీస్ హెడ్ శ్రీమతి దీపా బగాయ్ మాట్లాడుతూ, "అన్ని రాష్ట్రాల్లో మరింత అలసత్వం, సున్నితత్వం మరియు వనరులతో అమలు చేయాల్సిన చురుకైన కార్యాచరణ ప్రణాళికలు మనకు అవసరం. మంచి ప్రణాళికను రూపొందించడం పరిష్కారంలో భాగం మాత్రమే. ముఖ్యమైన భాగం0 ఏమిట0టే, ఆ పరిష్కారాన్ని మన0 ఉపయోగి0చ గలగడం" అని అన్నారు.ఈ చర్చలో పాల్గొన్న ఇంటర్నేషనల్ సస్టైనబిలిటీ స్టాండర్డ్స్ బోర్డ్ (ఐ ఎస్ ఎస్ బి) వ్యూహాత్మక అలయన్స్ డైరెక్టర్ శ్రీమతి మార్టి మెక్క్రీన్ మాట్లాడుతూ, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించడానికి , మూలధన మార్కెట్లకు మెటీరియల్, వాతావరణం, సుస్థిరత సమాచారాన్ని నివేదించడానికి ఒక ప్రపంచ ప్రామాణికమైన సుస్థిరత ప్రమాణాన్ని సృష్టించడానికి బోర్డు సిద్ధంగా ఉందని చెప్పారు. "ఇది గ్లోబల్ నార్త్ నుండి అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు డబ్బును తరలించడానికి సహాయపడుతుంది, ఇది ఉపశమన, అనుసరణ పరిష్కారానికి ఆర్థిక సహాయం చేయడానికి సహాయపడుతుంది" అని శ్రీమతి మెక్క్రీన్ అన్నారు.

అపోలో టైర్స్ సస్టైనబిలిటీ అండ్ సిఎస్ఆర్ హెడ్ శ్రీమతి రినికా గ్రోవర్ మాట్లాడుతూ, " మనం.సమాజంలోని ఏ వర్గాన్ని కూడా ప్రమాదంలోకి నెట్టలేము" అని అన్నారు.శ్రీమతి రినికా గ్రోవర్ మాట్లాడుతూ, "మేము సమాజంలోని ఏ వర్గాన్ని కూడా ప్రమాదంలోకి నెట్టలేము" అని అన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా చూసిన తీవ్రమైన వాతావరణ సంఘటనలు వాతావరణ మార్పుల యొక్క ప్రాణాంతక ప్రభావాలకు , అనుసరణ తక్షణ అవసరానికి కళ్ళు తెరిచేవిగా ఉన్నాయని, టెరి డైరెక్టర్ జనరల్ డాక్టర్ విభా ధావన్ తన స్వాగతోపన్యాసంలో అన్నారు. "అనుసరణ విషయానికి వస్తే, ఆహార ఉత్పత్తితో సహా అన్ని రంగాలను పరిశీలించడం అవసరం" అని అన్నారు.

వాతావరణ మార్పులను ఎదుర్కొనేలా భారతదేశ అనుసరణ సంసిద్ధతను పెంపొందించడానికి దృష్టి పెట్టవలసిన మూడు ప్రాంతాలను శ్రీ ఆర్ ఆర్ రష్మీ, విశిష్ట ఫెలో, టెరి వివరించారు. "వాతావరణ ప్రమాదాలు , దుర్బలత్వాన్ని చాలా స్పష్టంగా అంచనా వేయడం ఈ ఎంతో ముఖ్యం; ఆ తర్వాత, ప్రమాదాలను ఎదుర్కోవడానికి కమ్యూనిటీలు , రాష్ట్రాల అనుసరణ సామర్థ్యాన్ని , చివరకు, వనరులను పెంపొందించాలని." పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 'అడాప్షన్ రెడీనెస్ అండ్ లాంగ్ టర్మ్ స్ట్రాటజీ ఆన్ ఎడాప్షన్ ఇన్ ఇండియా' అనే అంశంపై టెరి ప్రజంటేషన్ కూడా ఇచ్చింది.

దిశ సమావేశంలో జమ్మూ కాశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించిన డాక్టర్ జితేంద్ర సింగ్ రాంబన్ జిల్లాలో లావెండర్ సాగు త్వరలో ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 14:సుగంధ ద్రవ్యాల మిషన్ కింద త్వరలో జమ్మూ కాశ్మీర్ లోని రాంబన్ జిల్లాలో లావెండర్ సాగు ప్రారంభం అవుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.రాంబన్ జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులను ఈరోజు జరిగిన దిశ సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ సమీక్షించారు. పొరుగున ఉన్న ధోడా జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన లావెండర్ సాగు విజయవంతం అయ్యిందని పేర్కొన్న డాక్టర్ జితేంద్ర సింగ్ త్వరలో రాంబన్ జిల్లాలో కూడా వీటి పెంపకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఇదివరకు ధోడా జిల్లాలో భాగంగా ప్రస్తుత రాంబన్ జిల్లా ఉండేది. రెండు ప్రాంతాల భౌగోళిక, వాతావరణ పరిస్థితులు దాదాపు ఒకే విధంగా ఉంటాయి. దీంతో దోడాలో విజయవంతంగా సాగుతున్న లావెండర్ పెంపకాన్ని రాంబన్ జిల్లాకు సులువుగా విస్తరించవచ్చు. లావెండర్ సాగు వల్ల యువతకు ప్రత్యామ్నాయ, ఆకర్షణీయ ఉపాధి అవకాశాలు లభిస్తాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న నిధులతో జిల్లాలో వివిధ అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్న తీరును డాక్టర్ జితేంద్ర సింగ్ సమావేశంలో సమీక్షించారు. జిల్లా సీనియర్ అధికారులు పథకాల కింద సాధించిన ప్రగతి, పనులు జరుగుతున్న తీరును మంత్రికి వివరించారు.కేంద్ర ప్రాయోజిత పథకాల కింద విడుదల అయిన నిధులు ఖర్చు వివరాలు మంత్రికి తెలిపారు.

ప్రాజెక్టుల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేసినప్పుడు మాత్రమే పథకాలు విజయవంతంగా అమలు జరుగుతాయని మంత్రి అన్నారు.

శాఖల వారీగా పథకాలు అమలు జరుగుతున్న తీరును డాక్టర్ జితేంద్ర సింగ్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వివిధ అంశాలను మంత్రి దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకు వచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు.

పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, అన్ని పథకాల కింద 100 శాతం అర్హులైన లబ్ధిదారులకు లబ్ది కలిగేలా చూడడానికి అధికారులు రెట్టించిన ఉత్సాహంతో మరియు అంకితభావంతో పని చేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ సంబంధిత విభాగాలను ఆదేశించారు.

అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నది ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ లక్ష్యమని ఆయన అన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాలు విజయవంతం అయ్యేలా చూసేందుకు సంబంధితులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

తమ ప్రాంతానికి వచ్చే ప్రజాప్రతినిధులతో అధికారులు కలిసి పనిచేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. పథకాల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లాలో వివిధ సీఎస్ఎస్‌లను విజయవంతంగా అమలు చేస్తున్న జిల్లా అధికార యంత్రాంగాన్ని డాక్టర్ సింగ్ అభినందించారు.

డీడీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శంషాద్, డీసీ రాంబన్ ముస్సరత్ ఇస్లాం, డీడీసీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు

భారతదేశం చేరుకుందని ప్రపంచం నేడు గుర్తించింది : శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, నవంబర్ 14:కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, భారతదేశం చేరుకుందని, ప్రపంచం నేడు గుర్తించిందని, పేర్కొన్నారు. ఇవాళ న్యూఢిల్లీలో ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

రాజకీయ ప్రపంచంలో, వ్యాపార ప్రపంచంలో అందరూ ఇప్పుడు భారత దేశ విధానాలను అంగీకరిస్తున్నారని శ్రీ గోయల్ అన్నారు. ఈ విషయాన్ని మరింతగా వివరిస్తూ, భారత దేశ విధానం చాలా సానుకూల మనస్తత్వాన్ని చూపుతుందని, తమ కోసం మెరుగైన జీవితాన్ని కోరుకునే బిలియన్లకు పైగా ప్రజల ఆకాంక్షలను చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విధానం కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే పరిమితం కాలేదని, అవినీతి రహిత సమాజానికి పెద్దపీట వేసే రాజకీయ స్థిరత్వాన్ని కూడా చూపుతుందని ఆయన స్పష్టం చేశారు.

భారతదేశం ప్రపంచంలోనే ఒక ప్రకాశవంతమైన ప్రదేశమనీ, ఇది బిలియన్ల మందికి పైగా ప్రజల జీవితాలను మెరుగు పరచడంతో పాటు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా సహాయం చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచం దాని స్వంత ఆర్థిక వృద్ధి, భారత దేశ మార్కెట్ కోసం మాత్రమే కాకుండా, భారత దేశ జనాభా డివిడెండ్ తో పాటు, భారీ టాలెంట్ పూల్ కోసం కూడా భారతదేశంపై ఆధారపడి ఉంది. రాబోయే 25 ఏళ్లలో భారతదేశం ప్రపంచ సూపర్ పవర్ గా అవతరించబోతోందని తాను నమ్ముతున్నానని శ్రీ గోయల్ అన్నారు.

దేశాలతో ఎఫ్.టి.ఎ. లలో ప్రవేశించేటప్పుడు భారతదేశ ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని శ్రీ గోయల్ హామీ ఇచ్చారు. భారతదేశం కేవలం తన కోసమే ఒప్పందాలను కుదుర్చుకోదు, అయితే అన్ని వాటాదారులతో విస్తృతమైన సంప్రదింపులతో పాటు, అన్ని సమస్యలను పరిష్కరించే లోతైన మేధోమథనం తర్వాత మాత్రమే ఒప్పందాలను కుదుర్చుకుంటుందని ఆయన తెలియజేశారు. భారతదేశం బలం ఉన్న స్థానం నుండి మాత్రమే చర్చలు జరుపుతుందనీ, అయితే న్యాయమైన, సమతుల్య ఒప్పందాన్ని కోరుకుంటుందని, శ్రీ గోయల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆర్.సి.ఈ.పి. (ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం) నుంచి వైదొలగడం మన పరిశ్రమ, మన దేశ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయమని శ్రీ గోయల్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

నూతన భారతదేశానికి ప్రకాశవంతమైన, చాలా శక్తివంతమైన, చాలా సంపన్నమైన భవిష్యత్తు ఉంది, అని శ్రీ గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశాన్ని శక్తివంతమైన యువ దేశంగా ఆయన పేర్కొన్నారు. ఇది జీవితంలో మంచి విషయాలను కోరుకుంటుందనీ, ప్రయోగాలు చేయడానికి, ఆవిష్కరణలకు, ఒడిదుడుకులు తట్టుకోడానికి, సిద్ధంగా ఉందనీ, ఆయన పేర్కొన్నారు.

నిన్న వారణాసిలో అంకుర సంస్థల యువజనులతో మాట్లాడిన సందర్భంగా తన అనుభవాన్ని పంచుకుంటూ, దేశంలో చాలా సానుకూల శక్తి ఉందని, జాతీయవాద స్ఫూర్తి ఉన్నత స్థాయిలో ఉందని, పేర్కొన్నారు. ప్రజల ఆలోచనా విధానం మారుతోంది, భారత దేశ విశ్వాసం బలపడుతోంది, భారత దేశ భవిష్యత్తు సురక్షితమైనది, అని అభివర్ణించారు.

రైతు కంట కన్నీరు.. టమాటా కిలో 50 పైసలు.. రైతులు గగ్గోలు..

అమరావతి: నవంబర్ 14:దేశానికి అన్నంపెట్టే రైతుకు కష్టాలు తప్పడం లేదు. ఏదోరకంగా రైతులు నష్టపోతూనే ఉన్నారు. మంట మంచిగా పండిన బాదే.. పండకపోయినా బాదే.. ఈసారి టమాటా సాగులో భారీగా దిగుబడి వచ్చింది. దీంతో టమాటా రేట్ భారీగా పడిపోయింది. రూ.50 పైసలు కిలో టమాటా!! ఇదెక్కడి న్యాయం అంటున్నారు రైతులు. ఈసారి టమాటా సాగులో దిగుబడి ఆశించిన మేర రావడంతో మొదట్లో రైతులు సంబురపడ్డారు. ఈ సంబురం ఎంతో సేపు లేదు. మార్కెట్ యార్డుకు తీసుకెళ్తే టమాటా రూ.50 పైసలు అంటున్నారు. మేమే పండించిన పంట ఖర్చు కూడా ఇందులో వెళ్లకపోగా.. అదనంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఆశించిన మేర పంటపడితే ధరలు ఇలా పడిపోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట నష్టపోయిన సమయంలో రూ.50-100 వరకు పలుకుతున్న ధరలు.. ఇప్పుడు రూ.50 పైసలు పలకడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఐయితే వ్యవసాయం చేసేదెలా అంటున్నారు. ఇదిలా ఉంటే? మార్కెట్లో 20 నుంచి 25 రూపాయలు.. కానీ కష్టించే రైతుకు మాత్రం లభించేది కిలోకి 50 పైసలు మాత్రమే. నిత్యం వంటగదిలో వాడే టమోటా ఒకప్పుడు వెలుగు వెలిగింది. ఇప్పుడు కూడా ధరలు తగ్గినా.. మరీ రైతుకు 50 పైసలు ఇచ్చేంత కాదు. టమోటా రైతులు మార్కెట్ కి కూడా తేవడానికి వీలులేనంతగా రేట్లు పడిపోయాయి. దీంతో టమోటా రైతులు లబోదిబోమంటున్నారు. కర్నూలు జిల్లాలో టమోటా ధరలు భారీగా పతనం అయ్యాయి. జిల్లాలో పత్తికొండ ఆస్పరి, ఆలూరు మండలాల పరిధిలో టమోటా విస్తారంగా సాగు చేస్తారు. మదనపల్లి మార్కెట్ తర్వాత పత్తికొండ మార్కెట్లో టమోటా ఎక్కువగా అమ్మకాలు కొనసాగుతాయి. ప్రతిరోజు 20 లారీలకు పైగా టమోటా ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. గత మూడు రోజుల క్రితం కిలో రూపాయి.. అర్థ రూపాయి కూడా పలకడం లేదు. ధర సంగతి తెలిసి కొంతమంది అక్కడే పారవోసి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ధరల స్థిరీకరణతో కొనుగోలు చేసి రైతులను ఆదుకొని తమకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పవన్ ఏం తేల్చేస్తావు..? నువ్వేమైనా పుడింగివా..? : మంత్రి బొత్స

న్యూఢిల్లీ, నవంబర్ 14:పవన్ కల్యాణ్ తేల్చేస్తా.. తేల్చేస్తా.. అంటున్నావు కదా ఏం తేల్చేస్తావు.. నువ్వేమైనా పెద్ద పుడింగివనుకుంటున్నావా అని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ జనసేన అధినేతపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ? నువ్వు చెప్పేదంతా ప్రజలు నమ్మడానికి నువ్వేమైనా యుగ పురుషిడివా అంటూ ప్రశ్నించారు. ఏపీలో ఇళ్లు లేని నిరుపేదల కోసం సీఎం జగన్ పాటు పడుతున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. జగనన్న ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు.

గతంలో వైఎస్ఆర్ పేదలకు ఇళ్ల నిర్మాణం మహాయజ్ఞంలా చేపట్టారన్నారు. దాన్నే సీఎం జగన్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. 71వేల ఎకరాల భూమి సేకరించి ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. నిస్వార్థంగా, కమిట్ మెంట్ తో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీని రాజకీయ పార్టీగా భావించడం లేదని స్పష్టం చేశారు. రూ.15 వేల కోట్ల అవినీతి జరిగిందని పవన్ ఆరోపిస్తున్నారన్నారు. కానీ తప్పుడు ఆరోపణలను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని వెల్లడించారు.

నెలన్నరలో రూ.3కోట్ల విలువైన పారాసిటమాల్ మాత్రలు మింగేశారు..!

న్యూఢిల్లీ, నవంబర్ 14: గత నెల రోజులుగా వైరల్ ఫీవర్లు విజృంభిస్తున్నాయి. డెంగ్యూ, టైఫాయిడ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నారు. ఓ జిల్లాలో ప్రతి ఇంట్లోని నలుగురు వ్యక్తుల్లో ఒకరు జ్వరపీడితులే. దీంతోపారాసిటమాల్ మాత్రల విక్రయాలు భారీగా పెరిగాయి. ఉత్తరప్రదేశ్‌లోని మోరాదాబాద్‌లో నెలన్నరవ్యవధిలో మొరాబాద్ జిల్లాలో రూ.3కోట్ల విలువైన పారాసిటమాల్ మాత్రల విక్రయాలు జరిగాయి. జిల్లాఆసుపత్రులు మొదలు కొని ప్రైవేట్ మెడికల్ స్టోర్ల వరకు పారాసిటమాల్ మాత్రకు విపరీతమైన డిమాండ్‌పెరిగింది. ఇటీవల వైరల్ ఫీవర్స్ భారీగా పెరిగాయని, అదే సందర్భంలో ఫీవర్స్‌లో మార్పులున్నాయనివైద్యులు పేర్కొన్నారు.

జ్వరం ప్రభావం చాలా రోజుల పాటు ఉంటుందని చెబుతున్నారు. అలాగే జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ఫలితంగా మందుల వినియోగం భారీగా పెరిగింది.

నవంబర్ మాసంలో ఇదే జోరు కొనసాగే అవకాశం ఉందని మెడికల్ వ్యాపారులు పేర్కొంటున్నారు. పారాసిటమాల్ దాదాపు పది బ్రాండెడ్, 15 జెనరిక్ ఔషధాల రూపంలో మార్కెట్‌లో అందుబాటులో ఉంది. ఇందులో డోలోకు ఎక్కువ డిమాండ్ ఉంది.

వీటితో పాటు కాల్పోల్, ఎసిక్లోపెనాక్, పారాసిటమ

పోలవరం ప్రాజెక్ట్ పూర్తిపై.. ఇంజినీర్లకే స్పష్టత లేదు.. మంత్రి హరీశ్ రావు

న్యూఢిల్లీ, నవంబర్ 14:కాళేశ్వరం ప్రాజెక్టు కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించారని తెలిపారు మంత్రి హరీశ్ రావు.

కాగా ఇప్పటికీ ఏపీలోని పోలవరం ప్రాజెక్టు పూర్తికాలేదని అన్నారు. మరో ఐదేళ్లయినా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేట్టు కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై అక్కడి ఇంజినీర్లతో మాట్లాడానని హరీశ్ రావు తెలిపారు. మరో ఐదేళ్లలో ప్రాజెక్టు పూర్తయితే గొప్పేనని ఇంజినీర్లు చెప్పారని వెల్లడించారు. పోలవరంపై అక్కడి ఇంజినీర్లకే స్పష్టత లేదన్నారు. కానీ తెలంగాణలో కాళేశ్వరంలో విపక్షాలు అనవసరంగా రగడ సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయోత్సవ ర్యాలీ

నల్లగొండ, నవంబర్ 14: మునుగోడు నియోజకవర్గానికి ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన విషయం విదితమే. ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా మునోగుడుకు విచ్చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ప్రజలకు అభివాదం చేశారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయోత్సవ ర్యాలీలో టీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 10 వేల ఓట్ల తేడాతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి డిపాజిట్ కోల్పోయారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాండా గారాలు విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి.....!

-జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి.

-ఇష్టపడి చదవితే భవిష్యత్తులో తలెత్తుకుని బతుకుతారు విద్య తో ఏదైనా సాధించవచ్చు.

-తెలంగాణ హ్యాండ్లూమ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, నవంబర్ 14(నేటి నిజం ప్రతినిధి) గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులకు అన్ని విషయాలపై కూలంకషంగా అధ్యయనం చేయడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి పేర్కొన్నారు.

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయ పుస్తక పఠనం విద్యార్థులలో ఉన్న ప్రతిభను మరింత మెరుగుపరుస్తుందన్నారు. చదువుతో మంచి నడవడిక, మానసిక పరివర్తన, బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు. పుస్తక పఠనం పై ఆసక్తి గల ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలన్నారు.

తెలంగాణ హ్యాండ్లూమ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని, సెల్ఫోన్లలో తలదించుకోకుండా, బాగా చదువుకుంటే భవిష్యత్తులో తలెత్తుకొని జీవించవచ్చన్నారు.పుస్తకం ఒక మంచి మిత్రుడని, జీవితం కూడా ఒక పుస్తకం లాంటిదేనన్నారు. ఖాళీ సమయాలలో తిరగకుండా బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలు, ఆశలను నెరవేర్చాలన్నారు. విద్యతో ఏదైనా సాధించవచ్చని, విద్యార్థులు లక్ష్యంతో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

ఖాళీ సమయాలలో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయాలని, ప్రతి పుస్తకం విద్యార్థులలో జిజ్ఞాస పెంపొందించడంతోపాటు నిత్య విద్యార్థిగా మార్చుతుందన్నారు.ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పట్లోళ్ల నరహరి రెడ్డి మాట్లాడుతూగ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల15వ తేదీన 5 నుండి 7వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖన,జ్ఞాపక శక్తి పోటీలు,16న జూనియర్స్,సీనియర్స్ విభాగాల్లో వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.17న పుస్తక ప్రదర్శన ఉంటుందని,18న 8వ తరగతి నుండి డిగ్రీ స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 19న విద్యార్థిలు ,మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారని,20న ముగింపు సమావేశం ఉంటుందని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో పాఠశాలలు , మరియు కళాశాలల విద్యార్థులు అధిక సంక్యాలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర, ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు : ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే బాండాగారాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. స్థానిక అమర్ చంద్ కళ్యాణ మంటపంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారిన కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకే అంకితం అవుతున్నారని, ఈ విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. పుస్తక పఠనాశక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 14 నుండి 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో రోజు వారీ కార్యక్రమాల్లో పచ్చదనం- పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం- కాలుష్యం నియంత్రణ అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని సూచించారు. సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ఎమ్మెల్యే అందించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పీటిసి బండారి రాం మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి మా ధవి, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, కౌన్సిలర్ ఇళ్ళందుల కృష్ణమూర్తి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉంది

- రైతు హక్కుల సాదన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నర్సింహులు



హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశానికి రైతు వెన్నుముఖ అని, రైతు లేనిదే దేశం లేదని,దేశం లో రైతులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని పై ఉందని తెలంగాణా రైతు హక్కుల సాదన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నర్సింహులు అన్నారు. నేడు దేశం లో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదనే ఆదార పడి ఉన్నారని, కాని గిట్టుబాటు దర లేక దేశానికి అన్నం పెట్టె రైతులు ఆత్మ హత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఫర్టిలైజర్స్ ధరలు పెరగటం, అతి వృష్టి అనా వృష్టి , అకాల వర్షాలు, అదిక వడ్డీలకు రుణాలు వంటి అనేక కారణాలతో నేడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న రన్నారు. అంతే కాకుండా పంట పండి మార్కెట్కు వెలితే దళారుల దోపిడిలు రైతులను బలి తీసుకుంటున్నా య న్నారు. పరిశ్రమల పెరుతో వ్యవసాయ భూమి తగ్గటం ,వ్యవసాయం చేసే రైతుల సంఖ్య రోజురోజుకు తగ్గి పోతుందన్నారు.ఇలాంటి పరిస్థితులను పాలకులు సరిదిద్దకపోతే ప్రజలకు ఆహారం దొరకని రోజులు వస్తాయని, దేశం లో ఆకలి చవులు పెరిగే అవకాశం లేకపోలేదన్నారు. నేడు అన్నం పెట్టి రైతుల విషయం లో ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కాన బర్చుతున్నయన్నారు.రాష్ట్రము లో రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్ల వేళల కృషి చేస్తానన్నారు. ప్రస్తుత పరిస్థల్లో వ్యవసాయం బారమై పోయిందని, గిట్టుబాటు ధర లబించక రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నరన్నారు. ఏ జీవి జీవించాలన్న ఆహారం కావాలి. అటువంటి ఆహారాన్ని ఉత్పత్తి చేసే రైతులు వ్యవసాయంలో వరుసగా నష్టాలకు గురౌతున్నారు. అప్పులు తీర్చలేక కొంతమది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయం చేసే రైతుల సంఖ్య తగ్గిపోతున్నది. వ్యవసాయం చేసే భూ పరిమాణం కూడా తగ్గుతుంది. రైతు కొడుకు వ్యవసాయం చేసే బదులు మరో పనికో, ఉద్యోగానికో వలస పోతున్నాడు. మన దేశంలో పంటలు దిగుబడి తగ్గిపోయి పంటలను ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకోవాలిసిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే భవిష్యత్తులో మరింత ఆహార కొరత ఏర్పడే ప్రమాదం వుందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలకు ఆహారం దొరకని రోజు రావొచ్చు. రైతుల ఆత్మహత్యలు, ఆకలిచావులు పెరిగిపోవచ్చునన్నారు." రైతే రాజు "" రైతే దేశానికి వెన్నముక రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే మన దేశంలో రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంతేకాదు ఆత్మహత్యలు చేసుకునే రైతుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. రైతాంగ సమస్యలపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయి. చెవిటివారి ముందు శంఖం ఊదినట్లు దున్నపోతు మీద వర్షం పడినట్లు వుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందన కరువైంది. రైతుల సంక్షేమం కొరకు, రైతులను రక్షించుకోవడానికి వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి ఒక సంస్థ అవసరం అయ్యింది. అందుకొరకే తెలంగాణా రైతు హక్కుల సాదన సమితి ఆవిర్భవించింది. రైతుల సంక్షేమం కొరకు వివిధ వర్గాల ప్రజల మద్దతు కూడగట్టి రైతులకు భరోసా కల్పించడమే రైతు హక్కుల సాదన సమితి ప్రథమ కర్తవ్యమన్నారు.తమ సాదన సమితి పోరాటానికి రైతులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి మద్దతు పలుకాలని కోరారు.

తాగునీటి కోసం చిన్నారి అభ్యర్థన.. స్పందించిన కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 14:చిల్డ్రన్స్ డే రోజున ఓ చిన్నారి చేసిన ట్వీట్‌పై రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. హైదరాబాద్‌లోని గోల్డెన్ సిటీ కాలనీ(పిల్లర్ నంబర్ 248) లో గత ఐదేండ్ల నుంచి తాగునీటి సమస్య ఉందని చిన్నారి ఉమర్ తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. డ్రింకింగ్ వాటర్ పైపులైన్ కోసం ఎదురుచూస్తున్నామని తెలిపాడు. అన్ని ట్యాక్సులు చెల్లిస్తున్నామని చెప్పాడు. ఈ ట్వీట్‌పై మంత్రి కేటీఆర్ స్పందించారు. గోల్డెన్ సిటీ కాలనీకి వెళ్లి సమస్య పరిష్కరించాలని జల మండలి ఎండీ దాన కిశోర్‌కు కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి కేటీఆర్ ఆదేశాలతో జల మండలి ఎండీ దాన కిశోర్ గోల్డెన్ సిటీ కాలనీకి వెళ్లారు. చిన్నారి ఉమర్‌ను దాన కిశోర్ కలిశారు. అనంతరం కేటీఆర్‌కు ట్వీట్ చేశారు జలమండలి ఎండీ. గోల్డెన్ సిటీ కాలనీకి వెళ్లి చిన్నారి ఉమర్‌ను కలిశాం. ఈ ఏరియాకు వాటర్ పైపులైన్ కోసం రూ. 2.85 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వర్షాకాలం కారణంగా మొన్నటి వరకు పనులు చేపట్టలేదు. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. వాటర్‌లైన్‌కు ఉమర్ నివాసం 3.94 కిలోమీర్ల దూరంలో ఉందని, అందుకు గానూ రూ. 94 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. రెండు వారాల్లో ఆ ఏరియాకు తాగునీటి సరఫరా చేస్తామని జలమండలి ఎండీ దాన కిశోర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎండీ దాన కిశోర్‌కు మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు.

ధరల పెంపు, బెల్టు షాపుల తొలగింపుతో తగ్గిన మద్యం విక్రయాలు : సీఎం జగన్

అమరావతి: నవంబర్ 14:బెల్టు షాపుల తొలగింపు, పర్మిట్ రూముల రద్దుతో మద్యం విక్రయాలు తగ్గాయని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఆదాయాన్నిచ్చే శాఖలపై సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో జగన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో మద్యం విక్రయాలపై సీఎం జగన్ సోమవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీగా తగ్గాయన్నారు. ఇందుకు ధరల పెంపు కూడా మద్యం విక్రయాల తరుగుదలకు ఓ కారణంగా నిలిచిందన్నారు. అక్రమ మద్యం తరలింపు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులకు మరింత అవగాహన కల్పించాలని జగన్ ఆదేశాలు జారీ చేశారు పన్ను చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేయాలన్నారు. పన్ను ఎగవేసే సంస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆదాయం పెరిగేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కూడా ఆయన అధికారులకు సూచించారు.

పర్మనెంట్ రెసిడెంట్స్‌కు కెనడా సైన్యంలోకి ఎంట్రీ

టొరంటో, నవంబర్ 14: కెనడా సైనిక దళం భారీ ప్రకటన చేసింది. ఆ దేశంలో ఉన్న శాశ్వత నివాసితులకు ఆఫర్ ఇచ్చింది. పర్మనెంట్ రెసిడెంట్స్ ఇక మిలిటరీలో చేరవచ్చు అని కెనడా ప్రకటించింది. ఈ ప్రకటన భారతీయులకు ఉపయుక్తం కానున్నది. రిమెంబరెన్స్ డే నేపథ్యంలో ఈ ప్రకటన చేశారు. అయితే ఇటీవల కెనడా సైన్యంలో చేరికలు తగ్గాయి. కొత్తగా సైనికుల్ని రిక్రూట్ చేయలేకపోతున్నారు. దీంతో వేలాది ఖాళాలు ఏర్పడ్డాయి. ఆ ఖాళీలను పూరించేందుకు పర్మనెంట్ రెసిడెంట్స్‌కు కూడా సైన్యంలో చేరే అవకాశం కల్పించారు.

2021 డేటా ప్రకారం కెనడాలో 80 లక్షల మంది వలసవాదులకు పర్మనెంట్ రెసిడెన్సీ ఉంది. కెనడా జనాభాలో వలసవాదులుసుమారు 21.5 శాతం ఉన్నారని తెలుస్తోంది. 2021లో లక్ష మంది భారతీయులకు కెనడా ప్రభుత్వం పర్మనెంట్ రెసిడెన్సీ కల్పించింది. రాబోయే రెండేళ్లలో మరో పది లక్షల మందికి కెనడా రెసిడెన్సీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

10వేలకు చేరువలో పత్తి ధర.. ఆరంభంలోనే అత్యధిక ధర

హైదరాబాద్, నవంబర్ 14:క్వింటాల్ పత్తి ధర రూ.10వేలకు చేరువలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో పత్తికి మార్కెట్ లో అత్యధిక ధర పలుకుతోంది. సాధారణంగా పత్తిని రైతులు తెల్ల బంగారంగా పేర్కొంటారు. ఈసారి అధిక వర్షాలకు పత్తి దిగుబడి తగ్గడం తోపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి బేళ్ల ధరలు ఆశాజనకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి పత్తికి రికార్డుస్థాయి ధర పలుకుతోంది. అన్ని వ్యవసాయ మార్కెట్లలో పత్తి ధర ప్రారంభ పాటనే రూ.8500కు పైగా పలుకుతుండడంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిస్తోంది. రాష్ట్రంలోని ఎనమాముల , జమ్మికుంట, స్పేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్లలో పత్తి ధర క్వింటాల్‌కు రూ. 9వేల దాకా పలుకుతోంది.మరో వారం, పది రోజుల్లో ధర రూ.10వేలను తాక నుందని వ్యవసా యశాఖ అధికారులు చెబుతున్నారు. గత సీజన్లోనూ పత్తి ధర పరుగులు పెట్టింది. గత సీజన్‌లో కరీంనగర్ జి ల్లా జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ పత్తికి గరిష్టంగా రూ.14 వేల దాకా పలికింది. అయితే ఈ ఏడాది కూడా ప్రారంభంలోనే మంచి ధర పలుకుతుండడంతో సీజన్ చివరినాటికి పత్తి మరోసారి రికార్డు సృష్టించనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 లక్షల ఎకరాల్లో పత్తిని రైతులు సాగు చేశారు. అయితే విస్తారంగా కురిసిన వర్షాలకు పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. 20 రోజులుగా వాతావరణం సహకరిస్తుండడంతో పత్తి ఏరే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు పత్తి రావటం క్రమంగా పెరుగుతోంది. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి, మార్చి దాకా పత్తి ఏరివేత కొనసాగనుందని రైతు సంఘాలు చెబుతున్నాయి.

దేశ రాజధాని ఢిల్లీలో దారుణం.. యువతిని దారుణ హత్య

- 35 ముక్కలుగా కట్ చేసి ఢిల్లీ అంతా విసిరికొట్టారు



న్యూ డిల్లీ నవంబర్ 14 (ఎక్స్ప్రెస్ న్యూస్);దేశ రాజధాని ఢిల్లీలో దారుణం వెలుగుచూసింది. ఒక యువతిని హత్య చేసి 35 ముక్కలుగా కట్ చేసి ఢిల్లీ అంతా విసిరికొట్టారు. ఇంతటి దారుణ హత్య కేసు విచారణ సమయంలో విస్తుపోయే వాస్తవాలు బయటకు వచ్చాయి. మృతురాలు శ్రద్ధా (26) ముంబైలోని ప్రముఖ సంస్థ కాల్ సెంటర్ లో పనిచేసేది ఆమెను ఆఫ్తాబ్ అమీన్ పూనావాలా ఇలా హత్య చేసినట్టు విచారణలో తేలింది.శ్రద్ధకు అఫ్తాబ్ అమీన్ పూలావాలతో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారి.. ఇద్దరూ సహజీవనం చేసే వరకూ సాగింది. అయితే వారి బంధాన్ని ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. దాంతో వారు ముంబై నుంచి ఢిల్లీకి పారిపోయి మెహ్రౌలీలో ఒక ఫ్లాట్ లో ఉండేవారు. కానీ వారి మధ్య పెళ్లి గురించి గొడవలు జరుగుతుండేవి.అవి ఒక రోజు తీవ్రరూపం దాల్చి ఇద్దరూ ఘర్షణకు దిగారు. ఈ క్రమంలోనే శ్రద్ధను అమీన్ హత్య చేశాడు. మే 18న ఈ ఘటన జరిగింది. తర్వాత ఆ హత్యను దాచిపెట్టేందుకు అమీన్ వ్యవహరించిన తీరు విన్న పోలీసులు షాక్ కు గురయ్యారు.శ్రద్ధ మృతదేహాన్ని 35 ముక్కలు చేసి.. వాటిని ఫ్రిడ్జ్ లో పెట్టారు. 18 రోజుల పాటు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వాటిని విసిరేశారు. అలా ఆ మృతదేహం జాడ లేకుండా చేశారు.శ్రద్ధ ఫోన్ ఎత్తకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులకు అనుమానం మొదలైంది. నవంబర్ 8న ఆమె తండ్రి ఢిల్లీలోని వారి ఇంటికి వచ్చాడు. కానీ ఆ ఫ్లాట్ కు తాళం వేసి ఉంది.దాంతో అతడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాని ఆధారంగా శనివారం అమీన్ ను అరెస్ట్ చేశారు. శ్రద్ధ తనను పదే పదే పెళ్లి చేసుకోవాలని కోరడం వల్లే తమ మధ్య గొడవలు జరిగేవని అమీన్ విచారణలో వెల్లడించాడు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

హిందూ మహాసముద్రంలోకి వచ్చిన 200 చైనా చేపల వేట బోట్లు..!

న్యూఢిల్లీ, నవంబర్ 14: ఈ ఏడాది తొలి నాళ్లలో దాదాపు 200 చేపల వేట పడవలు చైనా నుంచి హిందూ మహాసముద్రంలోకి వచ్చినట్లు భారత నావికాదళం తెలిపింది. ఈ నౌకలు చట్టవిరుద్ధంగా, ఎలాంటి సమాచారం లేకుండా ప్రవేశించాయని వెల్లడించింది. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ సమీపంలో ఈ బోట్లు చేపల వేట కొనసాగిస్తున్నాయని పేర్కొంది. చైనా నౌకలతోపాటు మరికొన్ని ఐరోపా దేశాల నౌకలు సైతం హిందూ మహాసముద్రంలో చేపల వేట నిర్వహిస్తున్నాయని నావికాదళం తెలిపింది.

ఇటీవల కాలంలో డీప్‌సీ ఫిషింగ్ ట్రాలెర్లు, ఇతర పడవల కారణంగా హిందూ మహాసముద్రంలో చైనా పడవల కదలికలు పెరిగాయి. చైనా తీరానికి దూరంగా డీప్‌సీ ఫిషింగ్ ట్రాలెర్లు ఇక్కడికి రావడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా సముద్ర గర్భం పరిస్థితులపై ఇది ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. 2015 నుంచి 2019 మధ్య 500 చైనా డీప్‌సీ ట్రాలెర్లు ఇక్కడకు వచ్చినట్లు కేంద్ర వర్గాలు తెలిపాయి.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంపెనీలపై జీఎస్టీ దాడులు

హైదరాబాద్, నవంబర్ 14:: బీజేపీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంపెనీలపై జీఎస్టీ దాడులు జరుగుతున్నాయి. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని సుశీ ఇన్ ఫ్రాలో స్టేట్ జీఎస్టీ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. మూడు గంటల నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుశీ ఇన్ ఫ్రాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. స్టేట్ జీఎస్టీ కింద కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టినట్లు ఆరోపిస్తూ.. సుశీ ఇన్ ఫ్రాపై జీఎస్టీ ఆఫీసర్లు సోదాలు చేస్తున్నారు. సుశీ ఇన్ ఫ్రా ఎండీగా రాజగోపాల్ రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి కొనసాగుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష.. ఇద్దరికి ఏడు వేల జరిమానా..



కరీంనగర్, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ న్యాయమూర్తి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడిన వారిని జూనియర్ సివిల్ రాణి ఎదుట హాజరుపరచగా రామగుండం మండలం జనగామకు చెందిన కొడారి సుమన్ కు ఒకరోజు జైలు శిక్షతోపాటు నాలుగు వేల రూపాయల జరిమానా, పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సిద్ధార్థ రవి కి ఒకరోజు జైలు శిక్ష మూడువేల రూపాయల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానలతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు.

నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరనీయం

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతదేశ మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిత్ జవర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని అబిడ్స్ లోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి ఆదిలీల ఫౌండేషన్ నేషనల్ చర్మెన్ డాక్టర్ ఆదినారాయణ, ఐపిసి జాతీయ అధ్యక్షులు కె.బి.శ్రీధర్, సుధాకర్ ఆనంద్‌రెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరనీయమని అన్నారు. పంచవర్ష ప్రణాళికలు, సహనం విషయంలో కానీ ఇలా ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి పరిశ్రమలు ఇరిగేషన్ ప్రాజెక్టులు.. పూర్వపు స్థితి నుండి ఆధునిక స్థితికి తీసుకురావడానికి నెహ్రూ కారణమన్నారు.నెహ్రూ గారికి భారతదేశం రుణ పడి ఉంది ఇది వారి స్ఫూర్తి గాంధీ బాట నెహ్రూ బాట అన్నారు.ఈరోజు మనకి స్ఫూర్తిదాయకంగా ఉండాలి తప్పులను గమనించాలి ..తప్పులను ఒప్పుకోకూడదు ..తప్పులు చేసే వారిని ఎదిరించాలి ప్రశ్నించాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పులు చేస్తూ తప్పులు చేయలేదని చెప్పుకున్తున్నారని అన్నారు.,దేశానికి ప్రాంతాలకు ప్రజలకు సమాజానికి ఇబ్బందులు కలిగే విధంగా అధికారం కోసం చేసే పనులను అడ్డుకోవాలన్నారు.

చిన్నారులకు కాలేయ మార్పిడిపై అవగాహన సదస్సును నిర్వహించిన పేస్ హాస్పిటల్

హైదరాబాద్, నవంబర్ 14:బాలల దినోత్సవం పురస్కరించుకుని హైదరాబాద్ లివర్ పాన్‌క్రియాస్ ఫౌండేషన్ తో కలిసి పేస్ హాస్పిటల్, పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. కాలేయ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల కోసం 24 గంటల అత్యవసర లివర్ హెల్ప్‌లైన్‌ను సైతం ఈ సందర్భంగా ఆవిష్కరించారు.పేస్ హాస్పిటల్స్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓ డజనుకు పైగా చైల్డ్ వారియర్స్ పాల్గొన్నారు. వీరంతా కూడా విజయవంతంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను చేయించుకోవడంతో పాటుగా ప్రాణాంతకమైన కాలేయ వ్యాధుల నుంచి బయటపడ్డారు. వీరికి ఘనంగా సత్కారం చేయడంతో పాటుగా రెండు నెలల ఇమ్యునోసప్రెసెంట్ ఔషధాలను మరియు సైకిల్స్‌ను అందించడం ద్వారా చురుకైన, ఆరోగ్యవంతమైన జీవితం గడిపాల్సిందిగా నటుడు విజయ్ దేవరకొండ మరియు మౌంటెనీర్ మాలావత్ పూర్ణ స్ఫూర్తి కలిగించారు.స్టార్ నటుడు, నిర్మాత శ్రీ విజయ్ దేవరకొండ మరియు ప్రపంచవ్యాప్తంగా ఏడు ఖండాలలో అత్యంత ఎత్తైన పర్వత శిఖరాలను అధిరోహించిన యువ మౌంటెనీర్ కుమారి మాలావత్ పూర్ణ ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. విజయవంతంగా అతి తీవ్రమైన కాలేయ వ్యాధులను అధిగమించిన చిన్నారులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక మాటలును విజయ్ మాట్లాడారు. ఆయన పిల్లలకు కొన్ని బహుమతులు అందించడంతో పాటుగా వారితో ముచ్చటించారు. మాలావత్ పూర్ణ ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ లివర్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు సహాయపడేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించారుసీనియర్ పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ సీహెచ్ మధుసూదన్ మాట్లాడుతూ "సరైన సమయంలో కనుగొనడం, మెరుగైన అవగాహనతో పీడియాట్రిక్ కాలేయ వ్యాధుల భారం కూడా ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగింది. సాధారణంగా తల్లిదండ్రులతో పాటుగా డాక్టర్లు సైతం చిన్నపిల్లల్లో పలు కారణాల వల్ల లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడానికి ఆసక్తి చూపరు. ఈ కారణాల చేతనే వారు అత్యంత విలువైన జీవితాలను కోల్పోతున్నారు. ఈ రోగులలో చాలా మంది , సరైన సమయంలో కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయడం వల్ల , పూర్తి ఆరోగ్యవంతమైన, సాధారణ జీవితాన్ని ఇతరులాలగానే ఆస్వాదించగలరు. వీరికి సాధారణ ఎదుగుదల సైతం ఉండటంతో పాటుగా ఇతర ఆరోగ్యవంతమైన చిన్నారుల్లాగానే ఉద్యోగాలు, కుటుంబాన్ని నిర్వహించగలరు. చాలామంది తల్లిదండ్రులు మరో పాప/బాబు కోసం ప్రయత్నించాలనుకుంటారు కానీ , చాలాసార్లు వారు తరువాత పుట్టబోయే బిడ్డ కూడా పీడియాట్రిక్ కాలేయ వ్యాధుల బారిన పడితే అనే సంశయంతో ఆగిపోతుంతారు. ఎందుకంటే అవి సాధారణంగా జన్యువరంగా వచ్చే అవకాశాలున్నాయి.దీనికి తోడు నిధులు అతి పెద్ద సమస్యగా నిలుస్తుంటాయి. కానీ, ప్రస్తుత క్రౌడ్ ఫండింగ్ , ప్రభుత్వ మద్దతుతో ఆర్థికంగా వెనుకబడిన, దిగువ మధ్య తరగతికి చెందిన ఎంతోమంది రోగులు కాలేయమార్పిడి శస్త్రిచికిత్స చేయించుకోవచ్చు. పీడియాట్రిక్ కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సపై దృష్టి సారించిన బృందం అద్భుతాలను సాధించగలదు" అని అన్నారు.కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఫణి కృష్ణ రావుల మాట్లాడుతూ "అవయన దాతగా మారడం ద్వారా మీరు మీ కాలేయాన్ని దానం చేయడం ద్వారా మరో చిన్నారికి పునర్జన్మ ప్రసాదించవచ్చు. అవయవదానం దగ్గరకు వచ్చేసరికి ప్రపంచంలో ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా చాలా వెనుకబడి ఉంది. అవయవదానం ?ప్రాణాలను కాపాడుతుంది అనే సందేశంను మీడియా విస్తృతంగా వ్యాప్తి చేస్తే కొంత మేర ఈ పరిస్థితిని మార్చవచ్చు. బ్రెయిన్ డెడ్ దాతలు లభ్యం కానప్పుడు తల్లిదండ్రులు, బంధువులు ముందుకు వచ్చి దానం చేయవచ్చు. ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకునే వ్యక్తుల కోసం 30% కాలేయం మాత్రమే వాడతారు కనుక పీడియాట్రిక్ రోగులకు కాలేయం దానం చేయడం సురక్షితం.

కలెక్టరేట్ భవననిర్మాణ పనులు పూర్తి చేయాలి: మంత్రి

- పనులు పరిశీలించిన మంత్రి పువ్వాడ, హరితహరం ఓఎస్డి ప్రియాంక వర్గీస్, కలెక్టర్ గౌతమ్

ఖమ్మం, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): ప్రజలను నాణ్యమైన, సత్వర సేవలు ఒకే దగ్గర అందించాలని, పరిపాలనా సౌలభ్యం కోసం నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనం నిర్మాణ పనులను దాదాపుగా పూర్తి కావచ్చయి.

ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, హరితహరం ఓఎస్డి ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ వీ.పీ గౌతమ్ తో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పరిశీలించారు. కొనసాగుతున్న ఆయా పనులను స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్లాన్ ను వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రీనరిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ చే లాంఛనంగా ప్రారభించుకునేందుకు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణం, లోపల జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. భవనం మొత్తం తిరిగి విద్యుత్ పనులు, ప్యాన్ల ఏర్పాటు, డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్, టైల్స్ పనులు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను కూడా జనాభా ప్రకారం 50 శాతంకు పెంచాలి

–జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడుడాల సుదాకర్

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సుప్రీంకోర్టు ఇడబ్లుఎస్ రిజర్వేషన్లను సమర్ధిస్తూ తీర్పు చెప్పినందున జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాలలో,స్థానిక సంస్థల ఎన్నికలలో , కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచాలని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడుడాల సుదాకర్ డిమాండ్ చేసారు. రిజర్వేషన్లపై ధించిన గరిష్ట పరిమితి 50 శాతంనూ సుప్రీం కోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున బిసి/ ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని డిమాండ్ చేసారు. ఇటీవల ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు చెల్లుతాయని, 50% గరిష్ట పరిమితి కూడా సరికాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అలాగే 103వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ 50 శాతం గరిష్ట పరిమితి తొలగించి ఇడబ్లుఎస్ ? లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. దీనితో రిజర్వేషన్లపై ఉన్న గరిష్ట పరిమితి తొలగిపోయింది. రిజర్వేషన్లపై న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా యున్న అవరోధాలు తొలగిపోయాయి. కావున వెంటనే బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం కేంద్రంలో 27 శాతం నుంచి 50 శాతం పెంచాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు.బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ – పార్లమ్మెంటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అందిచేస్తున్నారని విమర్శించారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు.

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన పువ్వాడ

ఖమ్మం, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య వారిచే నిర్వహించబడనున్న పెట్రోల్ బంక్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపార విస్తరణలో భాగంగా నిర్వహించనున్న పెట్రోల్ పంప్ కు సహకరిస్తామన్నారు. రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య రైతులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని, మొక్కజొన్న, పెసర్లు గిట్టుబాటు ధరకు సేకరించారని అన్నారు. మంచి నిర్ణయాలతో మార్క్ పెడ్ మరింత ముందుకు వెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఎదురుదెబ్బ, వైస్ ఛాన్సలర్ నియామకాన్ని కొట్టేసిన హైకోర్టు

తిరువనంతపురం నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: యూనివర్శిటీల పనితీరుపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు, గవర్నర్ ఆరిఫ్ ఖాన్ కు మధ్య తలెత్తిన వివాదం మలుపులు తిరుగుతోంది. స్టేట్ యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేరళ హైకోర్టు సోమవారంనాడు కొట్టివేసింది. దీంతో పినరయి విజయన్ సర్కార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలినట్టయింది.కేరళ యూనివర్శిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ స్టడీస్ వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ రిజి జాన్ నియామకాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నియామకం చట్టవిరుద్ధమని, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉందని కోర్టు స్పష్టం చేసింది. యూజీసీ నిబంధనలకు అనుగుణంగా కొత్త వైస్ ఛాన్సలర్ నియామకం చేపట్టాల్సిందిగా ఛాన్సలర్ ఆఫ్ యూనివర్శిటీస్‌ను ఆదేశించింది. ప్రస్తుతం ఛాన్సలర్ ఆఫ్ యూనివర్శిటీస్‌గా గవర్నర్ ఖాన్ ఉన్నారు. గవర్నర్ గత నెలలో తొమ్మిది యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్ల నియామకాలు యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ వారిని తమ పదవి నుంచి దిగిపోవాల్సిందిగా ఆదేశించారు. దీంతో కేరళ యూనవిర్శిటీల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివాదం మొదలైంది. ఇందుకు ప్రతిగా, విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగించి ప్రముఖ విద్యావేత్తలను నియమించాలని ప్రతిపాదిస్తూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపొందించి, దానిపై సంతకం చేయడానికి గవర్నర్‌కు పంపింది. ఇది తన అధికారాలను తగ్గిస్తూ ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ అని, తనకు తానుగా తీర్పు చెప్పలేనందున రాష్ట్రపతికి పంపిస్తానని గవర్నర్ ఆరిఫ్ ఖాన్ మీడియాకు తెలిపారు.

విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు : ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే బాండాగారాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. స్థానిక అమర్ చంద్ కళ్యాణ మంటపంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారిన కాలంలో విధ్యార్థులు మొబైల్ ఫోన్లకే అంకితం అవుతున్నారని, ఈ విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. పుస్తక పఠనాశక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 14 నుండి 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో రోజు వారీ కార్యక్రమాల్లో పచ్చదనం– పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం– కాలుష్యం నియంత్రణ అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని సూచించారు. సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ఎమ్మెల్యే అందించారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రఘువీర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పీటిసి బండారి రాంమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, కౌన్సిలర్ ఇళ్ళందుల కృష్ణమూర్తి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

10 వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ,అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 10 జెడ్ పి హెచ్ ఎస్ ప్రాథమిక పాఠశాలలో అలాగే అంగన్వాడీ కేంద్రంలో దినోత్సవం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక కౌన్సిలర్ సిరిగిరి చందు హాజరయ్యారు.వేడుకల సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చందు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలు వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పని చేద్దాం, బాలల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తే బంగారు భవిష్యత్ ఏర్పడుతుందన్నారు. మన రాష్ట్రాన్ని భారతదేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు అత్యున్నత ప్రతిభ కన్పించిన చిన్నారి టీచర్లకు కౌన్సిలర్ అభినందించడంతో పాటు బహుమతులు అందజేశారు .చిన్నారుల తాత నెహ్రూ మాదిరిగా డ్రెస్ కోడ్ తో పాఠశాలలకు హాజరై అలరించారు ఈ కార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం ,అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు .

నేటి బాలలే రేపటి పౌరులు

- శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): నేటి బాలలే రేపటి పౌరులని.. నవ భారత నిర్మాతలని.. వారి బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు.. ఉపాధ్యాయులు కలిసి కట్టుగా తోడ్పాటు నందించాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల రిజినల్ ఇంచార్జ్ ముద్రకోల రాజు అన్నారు. సోమవారం దివంగత మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమతోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన చిన్నారి టీచర్లను పాఠశాల యాజమాన్యం మల్లె పా టి శ్రీధర్ , డైరక్టర్ శ్రీవిద్య , డీజీఎం లక్ష్మణ్ రావు ,రీజియన్ ఇన్చార్జ్ ముద్రకోల రాజు , ప్రిన్సిపల్ సుదే శి కుమారి, అభినందించడంతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భగా రీజినల్ ఇన్ ఛార్జి ముద్రకోల రాజు మాట్లాడుతూ మన జీవితంలో అందమైనది.. అద్భుతమైనది..మళ్ళీ రానిది.. మళ్ళీ మళ్ళీ కావాలనుకునేది బాల్యమని అన్నారు. అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరమన్నారు. అభం, శుభం తెలియని ఆ పసి మనుసులు, పూతోటలో అప్పుడే విరబుసిన పువ్వులుగా అభివర్ణించారు. బాలల జీవితం బానిస జీవితం కాకుండా సమాజాన్ని మేల్కొలపాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుటకై ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్కూల్ డిన్ పి శేఖర్ , పిపి టి సృజన , ఏవో సుధీర్ , శశాంక్ , పీడీ సుధాకర్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

ప్రజావాణి ధరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయరాదు ....!

–జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, నవంబర్ 14 (నేటి నిజం ప్రతినిధి) వివిధ సమస్యల పరిష్కారంకై ప్రజావాణిలో వచ్చే ధరకాస్తుల పై చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి లతో కలిసి కలెక్టర్ శరత్ అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.

సమస్య పరిష్కరించాల్సిన సంబంధిత అధికారులు అర్జీదారు సమస్యను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. చేయగలిగినవన్నీ వెంట వెంటనే చేసి పరిష్కరించాలని, సమస్య పరిష్కారం కానట్లయితే కాకపోవడానికి గల కారణాన్ని వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు.ప్రజావాణి లో వివిధ సమస్యలపై (38) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, ఆర్జీ దారులు, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 47వేల కేసుల పరిష్కారం.. ఏపీ డీజీపీ

హైదరాబాద్, నవంబర్ 14:లోక్ అదాలత్ ద్వారా సుమారు 47 వేల కేసులు పరిష్కరించినట్లు ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ? పోలీసులపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు. పోలీసులుగా తమ బాధ్యత తాము నిర్వర్తిస్తున్నామన్నారు. అయ్యన్నపాత్రుడి విషయంలో పోలీసులు చట్ట ప్రకారమే వ్యవహరించారని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో లోన్ యాప్ లపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.